News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :289 | ఖమ్మం | బుధవారం, నవంబర్ 20, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



వచ్చే 20 ఏళ్ల పెట్టుబడుల్లో
'ఇండియా ఫస్ట్'!

- పరిశ్రమలకు ప్రధాని మోదీ కీలక పిలుపు
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెంచండి..
- స్వదేశీ ఉత్పత్తుల నాణ్యతతో ప్రపంచ మార్కెట్లను గెలవండి
- ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నారా?
- పన్ను రాయితీల ప్రయోజనాలు కార్మికులకూ అందాలి



భారత ప్రజాస్వామ్యం
పవిత్రమైనది

- ఎన్నికలను బహిష్కరిస్తే అంతం: రాహుల్ గాంధీ
- ఓటములు ఎదురైనా పోరాటం ఆపేది లేదు..
- ఎన్నికల వ్యవస్థలో లోపాలపై ప్రజలకు వివరిస్తాం
- మోదీ సర్కారుపై జైరాం రమేశ్ విమర్శలు..

రేషన్ కార్డు లేకపోయినా
జీవిత బీమా



- 2029లో రాష్ట్రంలోనే కాదు.. సిద్దిపేటలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుంది
- సిద్దిపేట అభివృద్ధికి రూ.550 కోట్లు కేటాయించాం
- ప్రజలు కోరిన నాయకుడికే టికెట్.. గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తా
- కేసీఆర్, హరీశ్‌రావు కుటుంబాల ఆస్తులపై సీఎం తీవ్ర విమర్శలు
- సిద్దిపేటలో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతి అర్హత గల కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా

సిద్దిపేట

2029 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా సిద్దిపేట గడ్డపై నా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు. పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. సిద్దిపేట అభివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం రూ.550 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. సిద్దిపేట గడ్డ కాంగ్రెస్ అడ్డా అని పార్టీ కార్యకర్తలు నిరూపించారని రేవంత్‌రెడ్డి అన్నారు. 2004లో వార్డు సభ్యుడిగా కూడా గెలవని హరీశ్‌రావు.. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో మంత్రి అయ్యారని - మిగతా 3లో



మిగులు జలాలపై
హక్కులు రావు

- కొత్త ప్రాజెక్టులకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- ఏపీ, తెలంగాణకు కీలక సూచనలు..
- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని స్పష్టీకరణ
- ట్రిబ్యునల్-2 అవార్డు వచ్చే వరకు చట్టబద్ధ విధానాలు పాటించాలని ఆదేశం
- మిగులు జలాల అంచనాతో నీటిపై హక్కులు రావని తేల్చిచెప్పిన బోర్డు



భారత్-జపాన్ బంధం మరింత బలోపేతం!

- రక్షణ రంగంలో కీలక ఒప్పందాలకు వేగం..
- 'యూనికార్న్' ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి
- స్టెల్త్ మాస్ట్ సాంకేతికత అభివృద్ధికి సహకారం..
- సముద్ర భద్రత, నౌకాదళ ఆధునికీకరణపై కీలక చర్చలు

రహదారులే ఆర్థికాభివృద్ధికి
పునాది

- మంచి రహదారులు దేశాల అభివృద్ధికి కీలకం
- మంచి రోడ్లు లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందదు: సీఎం రేవంత్‌రెడ్డి
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పారిశ్రామిక క్లస్టర్ల అనుసంధానానికి బలమైన రహదారుల నెట్‌వర్క్
- రోడ్డు ప్రమాదాలపై గడ్కరీ ఆందోళన..
- ఎన్‌హెచ్-65ను ఆరు వరుసలుగా విస్తరించాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి




హైదరాబాద్

మంచి రహదారులు లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సును కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. 'కనెక్టింగ్ రోడ్స్ క్రియేటింగ్ టుమారో' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు - మిగతా 3లో

సీఎం మాటల్లో వజన్ లేదు..
చేతల్లో విజన్ లేదు

- సిద్దిపేట సభలో విమర్శలకు బీఆర్ఎస్ నేత కౌంటర్
- పెండింగ్ అభివృద్ధి పనులపై సమాధానం చెప్పాలని డిమాండ్
- శ్రీకాంతాచారి తల్లికి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని గుర్తుచేసిన హరీశ్
- రైతుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శ



హైదరాబాద్

సిద్దిపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. సీఎం మాటల్లో వజన్ లేదని, చేతల్లో విజన్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో ప్రగల్భాలు తప్ప ప్రజల సమస్యల ప్రస్తావన లేదని హరీశ్‌రావు విమర్శించారు. కరవు పరిస్థితులతో - మిగతా 3లో



గ్రూప్ రిజర్వేషన్లపై
బెర్తుల పరిమితి తొలగింపు

- రైల్వే కొత్త నిబంధనలు
- బల్క్ టికెట్ల బుకింగ్ నిబంధనలను సవరించిన సౌత్ వెస్ట్రన్ రైల్వే
- గ్రూప్ బుకింగ్స్‌కు గరిష్ఠ బెర్తుల పరిమితిని పూర్తిగా ఎత్తివేత
- స్టేషన్ మేనేజర్లు, చీఫ్ రిజర్వేషన్ సూపర్‌వైజర్లకే అనుమతి ఇచ్చే అధికారం



బర్డ్‌ఫ్లూ కట్టడికి
స్వదేశీ వ్యాక్సిన్

- భారత్ శాస్త్రవేత్తల కీలక ముందడుగు!
- హెచ్5ఎన్1 వైరస్‌ను ఎదుర్కొనేందుకు తొలి దేశీయ టీకా అభివృద్ధి
- నవంబర్ 20న దేశానికి అంకితం చేయనున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

సైనిక చర్యపై రాజకీయ రగడ



- ఆపరేషన్ సిందూర్‌పై కుంభకోణం ఆరోపణలు.. మంత్రి వ్యాఖ్యలతో దుమారం
- రాఫెల్ ధరలపై వివాదాస్పద వ్యాఖ్యలు
- మంత్రి తీరుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
- సభలో నిరసన.. బయట విమర్శల దాడి



బాలల రక్షణకు
ప్రత్యేక జాగ్రత్తలు

- మానవ అక్రమ రవాణా బాధితుల రక్షణకు హైకోర్టు మార్గదర్శకాలు
- బాధితులు, నిందితులకు వేర్వేరు వసతి కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పోలీసుల నుంచి విద్యాసంస్థల వరకు 11 విభాగాలకు కీలక ఆదేశాలు
- బాధితులకు వైద్యం, న్యాయసాయం, పునరావాసం కల్పించాలని స్పష్టీకరణ

రేషన్ కార్డు లేకపోయినా జీవిత బీమా



-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. అనంతరం సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు కోరిన నాయకుడికే కాంగ్రెస్ టికెట్ ఇస్తానని సీఎం ప్రకటించారు. ఆ అభ్యర్థిని గెలిపించే బాధ్యత ప్రజలదేనని అన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తే నియోజకవర్గానికి మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు.

కుటుంబాల ఆస్తులపై ప్రశ్నలు

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కుటుంబాల ఆస్తులపై రేవంత్‌రెడ్డి ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే, ఉద్యమ నాయకుల కుటుంబాలు మాత్రం వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించాయని ప్రశ్నించారు. రంగనాయకసాగర్ సమీపంలో హరీశ్‌రావుకు, జన్వాడలో కేటీఆర్‌కు, కొండపోచమ్మ సమీపంలో కేసీఆర్‌కు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని నిలదీశారు. సోలిపేట రామలింగారెడ్డి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఆ కుటుంబానికి కనీసం సొంత కారు కూడా లేదని సీఎం పేర్కొన్నారు. మరోవైపు హరీశ్‌రావు కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎలా సమకూరాయని ప్రశ్నించారు. ఈ అంశాలపై ప్రజలు ఆలోచించాలని కోరారు.

ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందని విమర్శ

తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లికి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తగిన గుర్తింపు, పదవి ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ తన కుమారుడు, కుమార్తె, అల్లుడు, బంధువులకు పదవులు కల్పించుకున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనేక కుటుంబాలు అప్పులపాలయ్యాయని, ఉద్యమ ఫలాలు కొందరి కుటుంబాలకే దక్కాయని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో పన్నుల రూపంలో ప్రజల నుంచి రూ.20 లక్షల కోట్లు వచ్చాయని, ప్రాజెక్టుల పేరుతో మరో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని సీఎం ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న కారణంతోనే 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌రావుకు మంత్రి పదవి ఇవ్వలేదని వ్యాఖ్యానించారు.

కృష్ణా జలాల విషయంలో కేసీఆర్‌పై ఆరోపణలు

తనకు తెలుగుదేశం పార్టీతో ఎప్పుడో సంబంధాలు తెగిపోయాయని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తనను ముఖ్యమంత్రిని చేసిన ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసే ప్రసక్తే లేదన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అంగీకరిస్తూ సంతకం చేసింది కేసీఆర్, హరీశ్‌రావులేనని ఆరోపించారు. అప్పటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రగతిభవన్‌కు ఆహ్వానించి విందు ఇచ్చారని, రాయలసీమ ప్రాజెక్టు నిర్మాణానికి కేసీఆర్ సహకరించారని విమర్శించారు. కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టుకు మద్దతిచ్చారని ఆరోపించారు. ఏపీ పర్యటనలో రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిన్నారని, రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపైనా విమర్శలు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరీశ్‌రావు కీలక పాత్ర పోషించారని, నిర్మాణం పూర్తయిన కొద్ది కాలానికే ప్రాజెక్టులోని కీలక నిర్మాణాలు దెబ్బతిన్నాయని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలపై ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలు, గత ప్రభుత్వ పాలనలోని అంశాలపై విమర్శలతో సీఎం ప్రసంగం సాగింది. 2029 ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బాలల రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు



హైదరాబాద్: మానవ అక్రమ రవాణా బాధితుల సంరక్షణ, రక్షణ, పునరావాసం విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. బాధితులను, నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను ఒకే వసతి కేంద్రంలో ఉంచరాదని స్పష్టం చేసింది. బాధితుల హక్కులకు భంగం కలగకుండా, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరిస్తూ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ శాఖలు, పోలీసు విభాగాలు, న్యాయ సేవాధికార సంస్థలకు సూచించింది. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ప్రజ్వల దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. శామ్ కోషి, జస్టిస్ నర్సింగ్‌రావు నందికొండతో కూడిన ధర్మాసనం ఈ మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 11 అంశాల్లో బాధితుల గుర్తింపు, రక్షణ, పునరావాసం, న్యాయసాయం, నిరోధక చర్యలు, పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు చేసింది.

బాధితులు, నిందితులకు వేర్వేరు కేంద్రాలు

మానవ అక్రమ రవాణా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్షణ గృహాలను నిందితులు లేదా నిర్వాహకులను నిర్బంధించే కేంద్రాలుగా ఉపయోగించరాదని హైకోర్టు స్పష్టం చేసింది. బాధితులు, నిర్వాహకులు, నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు వేర్వేరు వసతి, పునరావాస ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ప్రత్యేక కరెక్షనల్ ఇన్‌స్టిట్యూషన్లు, చట్టబద్ధ నిర్బంధ కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించింది. కొత్త కేంద్రాలు అందుబాటులోకి వచ్చే వరకు ప్రస్తుతం ఉన్న చట్టబద్ధ సదుపాయాల్లో తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలంది. న్యాయస్థానం అనుమతి, చట్టబద్ధ ప్రక్రియ లేకుండా ఎవరినీ నిర్బంధించరాదని స్పష్టం చేసింది. గతంలో ఎఫ్ఐఆర్ నమోదైందనే కారణంతో మాత్రమే ఒకరిని నిర్బంధించడం లేదా రక్షణ గృహంలో ఉంచడం సరికాదని పేర్కొంది.

పోలీసులకు ప్రత్యేక మార్గదర్శకాలు

గత ఫిబ్రవరిలో జారీ చేసిన సమగ్ర ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను డీజీపీ, మహిళా భద్రతా విభాగం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ల ద్వారా అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. దాడులు నిర్వహించడానికి ముందే పక్కా ప్రణాళిక రూపొందించి, అనుమానిత నిర్వాహకులు, రిక్రూటర్లు, రవాణాదారులు, దోపిడీకి పాల్పడుతున్నవారిని గుర్తించాలని సూచించింది. రక్షించిన ప్రతి వ్యక్తి పరిస్థితిని విడివిడిగా అంచనా వేయాలని పేర్కొంది. బలవంతం, మోసం, అప్పుల బానిసత్వం, స్వేచ్ఛగా సంచరించే అవకాశం లేకపోవడం, వ్యక్తిగత పత్రాలను స్వాధీనం చేసుకోవడం వంటి అంశాలను పరిశీలించాలని తెలిపింది. దాడుల సమయంలో బాధితులను అనుమానిత నిర్వాహకులు, వారిపై నియంత్రణ కలిగిన వ్యక్తుల నుంచి వేరు చేయాలని ఆదేశించింది.

బాధితులను బెదిరించడం, ప్రభావితం చేయడం, సాక్ష్యాలను తారుమారు చేయడం వంటి చర్యలను అడ్డుకోవాలని సూచించింది. బాధితులకు తక్షణ వైద్య చికిత్స, మానసిక ప్రథమ చికిత్స అందించాలని, పత్రాలు, ఎలక్ట్రానిక్ ఆధారాలను చట్టప్రకారం భద్రపరచాలని పేర్కొంది.

అక్రమ కార్యకలాపాల నివారణకు చర్యలు

అక్రమ రవాణా, వ్యభిచార గృహాల నిర్వహణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు భవనాలను ఉపయోగించకుండా యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా డీజీపీ సూచనలు, ప్రజా అవగాహన ప్రకటనలు జారీ చేయాలని హైకోర్టు తెలిపింది. అయితే అద్దెకు వచ్చే వ్యక్తుల లింగం, వృత్తి, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్ష చూపరాదని స్పష్టం చేసింది. అక్రమ రవాణా, వ్యభిచార గృహాల నిర్వహణకు సంబంధించిన ధ్రువీకరించిన సమాచారాన్ని సంబంధిత పోలీసు విభాగాల మధ్య చట్టబద్ధంగా పంచుకునే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. కేవలం ఆరోపణల ఆధారంగా ఎవరినీ దోషిగా పరిగణించరాదని పేర్కొంది.

రక్షణ గృహాల వివరాలతో జిల్లా వారీ జాబితా

చట్టబద్ధంగా గుర్తింపు పొందిన రక్షణ గృహాలు, ఇతర సదుపాయాల వివరాలతో జిల్లా వారీగా జాబితా నిర్వహించాలని స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత అధికారులకు సూచించింది. ఆయా కేంద్రాల సామర్థ్యం, ప్రత్యేక సేవలు, సంప్రదింపు అధికారుల వివరాలను అందులో నమోదు చేయాలని పేర్కొంది. ఎవరినైనా రక్షణ గృహానికి పంపే ముందు అక్కడ ఖాళీలు, భద్రతా పరిస్థితులపై సంబంధిత సంస్థతో సాధ్యమైనంతవరకు సంప్రదించాలని తెలిపింది. సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న స్వచ్ఛంద సంస్థలను కేవలం ఆ కారణంతో నిర్బంధ కేంద్రాలుగా పరిగణించరాదని స్పష్టం చేసింది.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థలకు బాధ్యతలు

హైకోర్టు ఉత్తర్వులను అన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలకు పంపించాలని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించింది. సమన్వయం కోసం నోడల్ అధికారిని నియమించాలని సూచించింది. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు, మహిళా--శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, విద్యాశాఖలు, గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలతో జిల్లా స్థాయిలో సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపింది. బాధితులకు ఉచిత న్యాయసాయం, న్యాయవాదుల సేవలు, పరిహారం, పునరావాసం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. బలవంతపు శ్రమ, లైంగిక దోపిడీ, బాలల అక్రమ రవాణా, సైబర్ మోసాలు, సురక్షిత వలసలు, ఫిర్యాదు విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించింది.

విద్యాసంస్థల్లో ప్రతి సెమిస్టర్‌లో అవగాహన కార్యక్రమం

పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రతి విద్యా సెమిస్టర్‌లో కనీసం ఒక మానవ అక్రమ రవాణా నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఆన్‌లైన్ ప్రలోభాలు, లైంగిక దోపిడీ, సురక్షితంగా ఫిర్యాదు చేసే విధానాలు, సహాయం పొందే మార్గాలపై విద్యార్థులకు వివరించాలని సూచించింది. నిర్వహించిన కార్యక్రమాల వివరాలను సంబంధిత శాఖలకు సమర్పించాలని తెలిపింది.

బాలల రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు

బాలలుగా అనుమానించే వ్యక్తులను రక్షించినప్పుడు జువైనైల్ జస్టిస్ చట్టం, పోక్సో చట్టంలోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది. బాలలను పరిపాలనా సౌలభ్యం కోసం పెద్దల రక్షణ గృహాల్లో ఉంచరాదని, చట్టప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పరిధిలోకి తీసుకురావాలని పేర్కొంది.

బాలలకు వైద్యసాయం, కౌన్సెలింగ్, న్యాయసాయం అందించడంతోపాటు వారి గుర్తింపును గోప్యంగా ఉంచాలని సూచించింది. వారిని పదేపదే ప్రశ్నించడం, భయపెట్టే విధంగా విచారించడం చేయరాదని ఆదేశించింది.

సైబర్ నేరాలపై సమన్వయంతో చర్యలు

సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ ప్రకటనలు, ఉద్యోగ నియామక ఆఫర్ల ద్వారా జరిగే అక్రమ రవాణా, ప్రలోభాలు, దోపిడీ కేసుల్లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు, సైబర్ క్రైమ్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలని హైకోర్టు తెలిపింది. ఆన్‌లైన్ లైంగిక దోపిడీ, గ్రూమింగ్, బ్లాక్‌మెయిల్, వ్యక్తిగత చిత్రాల ప్రచారం, బాలలపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత పోలీసు లేదా సైబర్ క్రైమ్ విభాగాలకు పంపాలని సూచించింది. పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు సొంతంగా సమాంతర విచారణలు నిర్వహించరాదని స్పష్టం చేసింది.

మేజిస్ట్రేట్లు చట్టబద్ధ విచారణ చేపట్టాలి

'పిటా' చట్టంలోని సెక్షన్ 17 కింద ఉత్తర్వులు జారీ చేసే ముందు చట్టప్రకారం అవసరమైన విచారణ నిర్వహించాలని మేజిస్ట్రేట్లకు హైకోర్టు సూచించింది. బాధితులు, అనుమానిత నిర్వాహకులు, నేరస్తులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పాత్రలను విడివిడిగా పరిశీలించాలని పేర్కొంది. నిజమైన బాధితులను అనుమానిత దోపిడీదారులతో ఒకే రక్షణ గృహంలో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. కేవలం అనుమానం ఆధారంగా శిక్షాత్మక నిర్బంధం విధించరాదని, సంబంధిత వ్యక్తుల వాదనలు వినే చట్టబద్ధ ప్రక్రియను పాటించాలని ఆదేశించింది.

కలెక్టర్లు ఆరు నెలలకోసారి సమీక్ష

మహిళా, శిశు సంక్షేమం, కార్మిక, సాంఘిక సంక్షేమం, వైద్య, విద్యాశాఖలు, జిల్లా యంత్రాంగం సమన్వయం కోసం సంప్రదింపు అధికారులను నియమించాలని హైకోర్టు పేర్కొంది. బాధితులకు వైద్య, మానసిక సహాయం, పునరావాసం, తిరిగి సమాజంలో కలిసేందుకు అవసరమైన సేవలు అందించాలని సూచించింది. జిల్లా కలెక్టర్లు ప్రతి ఆరు నెలలకు కనీసం ఒకసారి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆదేశించింది. ఆశ్రయ గృహాల లభ్యత, శిక్షణ అవసరాలు, అవగాహన కార్యక్రమాలు, బాధితులకు సేవలు అందడంలో ఎదురవుతున్న జాప్యాలను సమీక్షించాలని తెలిపింది.

మూడు నెలల్లో తొలి అమలు నివేదిక

హైకోర్టు ఉత్తర్వులు అందిన మూడు నెలల్లోగా ప్రాథమిక అమలు నివేదికను రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శికి సమర్పించాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించింది. ఆ తర్వాత ఏడాది పాటు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పురోగతి నివేదికలు అందించాలని పేర్కొంది.ప్రత్యేక వసతి కేంద్రాల ఏర్పాటు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, బాధితులు--నిందితులను వేరు చేసే విధానం, నిరోధక చర్యలు, శాఖల మధ్య సమాచార మార్పిడి వివరాలను తొలి నివేదికలో పొందుపరచాలని సూచించింది. బాధితుల పేర్లు, గుర్తింపును వెల్లడించే వివరాలను నివేదికల్లో పేర్కొనరాదని స్పష్టం చేసింది.

బాధితుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

మానవ అక్రమ రవాణా బాధితులను నిందితులతో కలిపి చూడకుండా, ప్రతి వ్యక్తి పరిస్థితిని విడివిడిగా పరిశీలించి రక్షణ కల్పించడమే ఈ మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం. పోలీసు, న్యాయ, విద్యా, సంక్షేమ శాఖల మధ్య సమన్వయంతో బాధితులకు భద్రత, న్యాయం, పునరావాసం అందేలా హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

రహదారులే ఆర్థికాభివృద్ధికి పునాది

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. మంచి రహదారులు దేశాల అభివృద్ధికి కీలకమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ధనిక, అభివృద్ధి చెందిన దేశాలు గొప్ప రోడ్లను నిర్మించడం వల్లే ఆ స్థాయికి చేరుకోలేదని, గొప్ప రహదారులే దేశాలను సంపన్నంగా, అభివృద్ధి చెందినవిగా మారుస్తాయని వివరించారు. పారిశ్రామిక క్లస్టర్లను అనుసంధానించేలా బలమైన రోడ్ నెట్‌వర్క్ అభివృద్ధిపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. జాతీయ ప్రయోజనాలు, భద్రత, మౌలిక సదుపాయాలు, ప్రజల సంక్షేమం వంటి అంశాల్లో రాజకీయాలకు తావుండకూడదని సీఎం అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో రాజకీయ పోరాటాలు ఉన్నప్పటికీ, మిగిలిన సమయంలో దేశాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జాతీయ అభివృద్ధిలో తెలంగాణ తనవంతు పాత్ర పోషించేలా కృషి చేస్తానని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు.

డిసెంబర్ 7 నుంచి ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ఈ సదస్సు కీలకంగా నిలుస్తుందని చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన రవాణా, రహదారి అనుసంధాన సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

రోడ్డు ప్రమాదాలు కలచివేస్తున్నాయి: గడ్కరీ

భారత్ రోడ్ కనెక్టివిటీలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మౌలిక వసతుల కల్పనలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రహదారుల నాణ్యత మెరుగుపడితే దేశానికి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, వారిలో ఎక్కువ మంది యువత ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు రహదారుల రూపకల్పన దశ నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డీపీఆర్‌లు (వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు) నాణ్యతతో రూపొందడం లేదని గడ్కరీ అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి తొలగించాల్సిన బాధ్యత ఇంజినీర్లపై ఉందన్నారు. ఇకపై రోడ్లపై బ్లాక్ స్పాట్లు లేకుండా చూడాలని, ప్రతి ఇంజినీర్ రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

ఎన్‌హెచ్-65ను ఆరు వరుసలుగా విస్తరించాలి

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఎన్‌హెచ్-65ను ఆరు వరుసలుగా విస్తరించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ఉత్తర భాగం పనులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రహదారి అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచేందుకు కేంద్రం సహకరించాలని కోరారు.

ఈ నెల 22 వరకు సదస్సు

హెచ్‌ఐసీసీలో జరుగుతున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ఈ నెల 22 వరకు కొనసాగనుంది. దేశవ్యాప్తంగా రహదారులు, జాతీయ రహదారుల నిర్మాణ రంగానికి చెందిన నిపుణులు, ఇంజినీర్లు, అధికారులు సహా సుమారు 3,500 మంది ఇందులో పాల్గొంటున్నారు. రహదారుల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత, నాణ్యత, భద్రత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణమైన మౌలిక వసతులపై ఈ సదస్సులో చర్చలు జరగనున్నాయి.

సీఎం మాటల్లో వజన్ లేదు.. చేతల్లో విజన్ లేదు

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బందులు పడుతున్న రైతులకు భరోసా కల్పించే ప్రకటనలు చేయలేదన్నారు. సిద్దిపేటలో నిలిచిపోయినట్లు తాము పేర్కొంటున్న రూ.1,070 కోట్ల విలువైన పెండింగ్ అభివృద్ధి పనుల గురించి సీఎం మాట్లాడలేదని విమర్శించారు.

ఇందిరమ్మ బీమాపై ప్రస్తావనేదీ?

సీఎం ప్రచారం చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి సభలో స్పష్టమైన వివరాలు వెల్లడించలేదని హరీశ్‌రావు ఆరోపించారు. పథకం అమలు, ప్రజలకు అందే ప్రయోజనాలపై సమగ్ర సమాచారం ఇవ్వకుండా ఇతర అంశాలపై విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు.

పార్టీ మార్పుపై వ్యాఖ్యలు హాస్యాస్పదం

తాను పార్టీ మారతానంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. పార్టీ మార్పు గురించి సీఎం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గాంధీ దేశభక్తిని జిన్నా ప్రశ్నించినట్లుగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఘాటుగా స్పందించారు.

శ్రీకాంతాచారి తల్లికి కేసీఆర్ టికెట్ ఇచ్చారు

తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు గతంలో కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. అయితే ఆమెను ఓడించింది కాంగ్రెస్ మంత్రివర్గంలోని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. శ్రీకాంతాచారి కుటుంబం గురించి మాట్లాడే ముందు ఈ విషయాలను గుర్తు చేసుకోవాలని సూచించారు.

కేసీఆర్ పథకాలను నిలిపివేశారని ఆరోపణ

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బండ్ పెట్టిన కేసీఆర్ పథకాల జాబితా చాలా పెద్దదని పేర్కొన్నారు. క్యాన్సర్‌తో బాధపడిన ముత్యంరెడ్డిని కేసీఆర్ అమెరికాకు పంపించి చికిత్స అందించారని గుర్తుచేశారు. సిద్దిపేట సభలో సీఎం చేసిన విమర్శలకు సమాధానంగా హరీశ్‌రావు రైతుల సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు అంశాలను ప్రస్తావించారు. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య విమర్శలు మరింత తీవ్రం కావడంతో సిద్దిపేట కేంద్రంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.

మిగులు జలాలపై హక్కులు రావు

హైదరాబాద్, నవంబర్ 19: కృష్ణా నదిపై కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టే విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కీలక సూచనలు చేసింది. ముందస్తు అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టవద్దని స్పష్టం చేసింది. కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి సంబంధించిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 అవార్డు వెలువడే వరకు చట్టబద్ధమైన విధానాలను తప్పనిసరిగా పాటించాలని రెండు రాష్ట్రాలకు లేఖ రాసింది. కొత్త ప్రాజెక్టులను చేపట్టే ముందు వాటికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించాలని కేఆర్ఎంబీ సూచించింది. బోర్డు ముందస్తు అనుమతి పొందిన తర్వాతే అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తీసుకోవాలని స్పష్టం చేసింది. అనుమతులు లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది.

తెలంగాణ వైఖరిపై బోర్డు వ్యాఖ్యలు

కేఆర్ఎంబీ పరిధిని సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసిన విషయాన్ని బోర్డు తన లేఖలో ప్రస్తావించింది. బోర్డు పరిధినే ప్రశ్నిస్తూ, అదే సమయంలో వివాదాల పరిష్కారానికి బోర్డు జోక్యం కోరడం పరస్పర విరుద్ధమైన వైఖరని వ్యాఖ్యానించింది.

ఏకాభిప్రాయం లేకుండా నిర్ణయాలు కష్టం

బోర్డులో ఏకాభిప్రాయం ఏర్పడకుండా వివాదాస్పద అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కేఆర్ఎంబీ పేర్కొంది. బోర్డు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో రాష్ట్రాలు విఫలమైతే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

మిగులు జలాలపై హక్కులు రావు

నదిలో మిగులు జలాలు ఉన్నాయనే అంచనా ఆధారంగా వాటిని వినియోగించుకునే హక్కులు రాష్ట్రాలకు సంక్రమించవని బోర్డు తేల్చిచెప్పింది. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయడం సంబంధిత ట్రిబ్యునల్ పరిధిలోని అంశమని స్పష్టం చేసింది. ట్రిబ్యునల్ నిర్ణయాలు, చట్టబద్ధ నిబంధనలకు అనుగుణంగానే నీటి వినియోగం జరగాలని సూచించింది. కృష్ణా జలాల పంపిణీ, కొత్త ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో కేఆర్ఎంబీ తాజా లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది. బోర్డు సూచనలపై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

వైద్య శాఖ కార్యక్రమాల పనితీరు మెరుగుపరచాలి

- ఆభా కార్డుల జనరేషన్ వేగవంతం చేయాలి.. 108 అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



సీకే న్యూస్ ప్రతినిధి -- పనపర్తి జిల్లా:జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అమలవుతున్న అన్ని కార్యక్రమాల పనితీరును మెరుగుపరిచి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆభా (ఆదీనూ) కార్డుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతిరోజూ కనీసం 200 కార్డులు జనరేట్ చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. 108 అంబులెన్స్ సేవల వినియోగాన్ని పెంచి, అత్యవసర సమయాల్లో ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు.
అదేవిధంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల సంఖ్యను పెంచి, వ్యాధులను ముందస్తుగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీ–హబ్ ద్వారా రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు అందుబాటులో ఉంచి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.
వైద్య శాఖ పరిధిలోని ప్రతి కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, పనితీరులో ఆశించిన పురోగతి సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర మోహన్, ఇతర వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సోలార్ ప్లాంట్, బ్యాటరీ నిల్వ వ్యవస్థ

- చికుపల్లి సోలార్ ప్రాజెక్టు, 33 కేవీ లైన్లు, సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



సీకే న్యూస్, వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీం:మారుమూల గ్రామాల్లో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు టీజీ ఎన్పీడీసీఎల్ వినూత్న ప్రాజెక్టులు చేపడుతోంది. ఇందులో భాగంగా సౌర విద్యుత్ ఉత్పత్తితో పాటు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (దీజూూా) ఏర్పాటు చేయనున్నట్లు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు.

చికుపల్లిలో సోలార్ ప్లాంట్ పరిశీలన

గురువారం వాజేడు మండలం చికుపల్లి గ్రామంలో ప్రతిపాదించిన సోలార్ ప్లాంట్, బ్యాటరీ నిల్వ వ్యవస్థ పనుల పురోగతిని సీఎండీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పగటిపూట సౌర విద్యుత్ ద్వారా గ్రామ అవసరాలు తీర్చడంతో పాటు, మిగులు విద్యుత్‌ను బ్యాటరీల్లో నిల్వ చేసి రాత్రి వేళల్లో వినియోగించేలా ఈ వ్యవస్థ రూపొందుతోందని తెలిపారు. దీని ద్వారా సంప్రదాయ విద్యుత్ సరఫరాపై ఆధారపడటం తగ్గి, మారుమూల గ్రామాల్లో విద్యుత్ నాణ్యత, విశ్వసనీయత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

33 కేవీ లైన్లు, ధర్మారం సబ్‌స్టేషన్ సమీక్ష

అనంతరం వాజేడు సెక్షన్ పరిధిలో 33 కేవీ కవర్డ్ కండక్టర్ పనులను పరిశీలించారు. ధర్మారం సబ్‌స్టేషన్‌ను సందర్శించి, వాజేడు నుంచి ధర్మారం వరకు నిర్మిస్తున్న 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్ పనుల పురోగతిని సమీక్షించారు.
ధర్మారం నుంచి కన్నాయిగూడెం వద్ద సమ్మక్క–సారక్క బ్యారేజీ మీదుగా కన్నాయిగూడెం సబ్‌స్టేషన్‌కు 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏడీఈ/వెంకటాపురం ఉమారావును ఆదేశించారు.

సిబ్బందితో సమావేశం – ముందస్తు చర్యలకు సూచన

ధర్మారం సబ్‌స్టేషన్‌లో వాజేడు విద్యుత్ సిబ్బందితో సమావేశమై క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు, గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు అవసరమైన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, రానున్న వేసవిలో అధిక లోడ్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

రొయ్యూరు సబ్‌స్టేషన్ సంక్రాంతి నాటికి పూర్తి చేయాలి

అనంతరం ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ పనులను పరిశీలించి, నిర్మాణం వేగవంతం చేసి సంక్రాంతి పండుగ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఎస్ఈ సదానందం, డీఈ/ఏటూరునాగారం జె. పురుషోత్తం, ఏడీఈ/వెంకటాపురం ఉమారావు, ఏఈ/వాజేడు అర్షద్ మరియు వాజేడు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్కట్ పల్లి గ్రామంలో 35 మందికి నూతన పింఛన్లు మంజూరు

- లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 19: అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఇందులో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) వర్కట్ పల్లి గ్రామానికి చెందిన నూతనంగా పింఛన్లు మంజూరైన 35 మంది లబ్ధిదారులకు తన చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ బంగారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలు



సికె.న్యూస్. అదిలాబాద్: భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలను ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత అదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు “ఇందిరా గాంధీ అమర్ రహే” అంటూ నినాదాలు చేయడంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం మారుమోగింది.అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఇందిరమ్మ బీమా పథకం ప్రచార పాంప్లెట్లను డాక్టర్ నరేష్ జాదవ్ విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూభారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరా గాంధీ దేశ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు, దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యానికి ఆమె నాయకత్వం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని గుర్తుచేశారు.పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. ఇందిరా గాంధీ గారి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, రైతులు, మహిళలు, అణగారిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఆదివాసీ గిరిజనులకు భూములు పంచిన చరిత్ర ఇందిరా గాంధీ గారి ది అని అయన అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అందులో భాగంగా ప్రారంభిస్తున్న ఇందిరమ్మ బీమా పథకం ద్వారా ప్రజలకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ పథకం గురించి ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా గారు, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్,ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నపూర్ణ గారు, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార గారు. జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ మీర్జా ఇమ్రాన్ బేగ్ గారు, జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ గారు, లీగల్ సెల్ అధ్యక్షులు మంగేష్ దేవతడే గారు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవిదాస్ చారి గారు,మావాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గారు,జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ లు అక్తర్ అలీ గారు, ,, సేవాదళ్ ఆఫ్సర్ గారు,పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వార్డ్ ప్రెసిడెంట్ లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల బాధ్యులు, పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా 8వ ఎడిషన్‌పై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:ఖేలో ఇండియా 8వ ఎడిషన్ క్రీడా పోటీలపై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజల్లో ముఖ్యంగా యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ గోడం నాగేశ్‌తో కలిసి ఖేలో ఇండియా 8వ ఎడిషన్‌కు సంబంధించిన ప్రచార పోస్టర్లు, లోగోలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖేలో ఇండియా 8వ ఎడిషన్ నిర్వహణలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం లభించడం గర్వకారణమన్నారు. ఈ నెల 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఖేలో ఇండియా ప్రచారానికి సంబంధించిన ‘పాలోపిట్ట’ లోగో, మస్కట్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యువత, విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యతను తెలియజేస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి, యువ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి. అనూష, ప్రజాప్రతినిధులు, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు దయానంద్, పార్థసారథి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తప్పలకు తావివ్వకుండా ‘ఇందిరమ్మ బీమా’ నమోదు

ఎడిట్ ఆప్షన్ లేనందున అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ రాజర్షిషా



సికె.న్యూస్..ఆదిలాబాదు:ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం అమలుపై గురువారం బేలా మండల ఎంపిడిఓ కార్యాలయం నుండి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ భీమా పథకం ఆన్‌లైన్‌లో వివరాలు సమర్పించిన తర్వాత ‘ఎడిట్’ (సవరణ) ఆప్షన్ ఉండదని, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఏమాత్రం తప్పులు జరగకుండా వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. పొరపాట్లు జరిగితే భవిష్యత్తులో లబ్ధిదారులకు బీమా క్లెయిమ్ అందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు.
శిబిరాలు ప్రారంభించే ముందే లాగిన్లతో తప్పనిసరిగా టెస్ట్ రన్ నిర్వహించి, గ్రామ పంచాయతీలు, మండలాల పేర్లు సరిగ్గా కనిపిస్తున్నాయో లేదో సరిచూసుకోవాలని సూచించారు. ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే తెలియజేయాలనీ, నెట్‌వర్క్ సమస్య ఉన్న గ్రామాల్లో కాకుండా, తొలుత నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న పంచాయతీల్లో శిబిరాలు ప్రారంభించి, సోమవారం నాటికి పూర్తిస్థాయిలో నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పెద్ద పంచాయతీలు, పట్టణ వార్డుల్లో రద్దీని నివారించేందుకు రెండు, మూడు చోట్ల శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల ప్రింట్ అవుట్లు, స్కానింగ్ అవసరం లేదని, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేసి పీడీఎఫ్ రూపంలో భద్రపరుచుకోవచ్చని వివరించారు. అయితే ప్రతి శిబిరంలో ‘క్యాంప్ లెవల్ రిజిస్టర్’ను పక్కాగా నిర్వహించి, ట్రాన్సాక్షన్ ఐడీ, ఎఫ్ఎస్సీ నంబర్, లబ్ధిదారు, నామినీ వివరాలతో పాటు లబ్ధిదారు, క్యాంప్ అధికారి, సూపర్‌వైజర్ సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. కుటుంబానికి ఆధారమైన 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వ్యక్తిని అర్హుడిగా గుర్తించాలని, వారికి ఇప్పటికే రైతు బీమా లేదా ఇతర ప్రభుత్వ బీమా పథకాలు ఉన్నాయో లేదో పక్కాగా నిర్ధారించుకుని నమోదు చేయాలన్నారు. మీసేవ కేంద్రాలను సైతం వినియోగించుకోవచ్చని, ఈ సేవలకు లబ్ధిదారుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకూడదని తేల్చిచెప్పారు. అర్హులై ఉండి పెండింగ్ రేషన్ కార్డు కుటుంబాల దరఖాస్తులను పరిష్కరించి అందజేయాలని, కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. పీవీటీజీ ఆవాసాల్లో బీమా శిబిరాలతో పాటే ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రాల జారీని అనుసంధానం చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ కోసం శిక్షణ పొందిన ఆపరేటర్లతో పాటు డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వం పంపిన నమూనా బ్యానర్లు, పోస్టర్లను మాత్రమే ఎలాంటి మార్పులు చేయకుండా ప్రదర్శించాలని పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కౌంటర్, కాల్ సెంటర్ నంబర్లపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, ఎస్.రాజేశ్వర్, ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, బేలా మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపిడిఓ మహేష్ కుమార్, ఏంఆర్ఓ ప్రవీణ్ కుమార్ లతో పాటు అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఏంపిఓలు, మండల స్థాయి సూపర్ వైజర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులు, సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెట్లపల్లి అనిల్ పై సస్పెన్షన్ ఎత్తివేత

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్



సికె.న్యూస్. సోనాల:సోనాల మండలానికి చెందిన సోనాలో పట్టణ అధ్యక్షుడు చెట్లపల్లి అనిల్ పై కాంగ్రెస్ పార్టీ వీధించిన సస్పెన్షన్ను పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ఎత్తివేస్తున్నట్టు, పార్టీ క్రియాశీల కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారుపార్టీ సస్పెన్షన్ ఎత్తివేసిన జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను, పార్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరింత కృషి చేస్తానని, కార్యకర్తలు అందరితో కలిసి పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నానని చెట్లపల్లి అనిల్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న, పట్టణ అధ్యక్షులు కసరే పోతన్న, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :భారతదేశ దివంగత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గౌరవ గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ...
దేశ సమగ్రత, సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీ గారని, దేశ అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మహిళా సాధికారతకు, పేద ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన కృషి ఎప్పటికీ ఆదర్శప్రాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, చంద్రశేఖర్. కరాటే సత్యం. మాజీ వైస్ చైర్మన్ బాబర్ మరియు నాయకులు వంట భాస్కర్. వెంకటేశ్వర్ రెడ్డి. ఇలియాస్. రిజ్వాన్. వెంకటేష్.మాజీ కౌన్సిలర్లు, సంఘాల నర్సింలు. ఎండి.ఇసాక్‌మహేష్. మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ లీడర్స్ శ్రీనివాసులు. దినేష్. రాము. వంశీ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త గణేష్.ఎం.కే ప్రవీణ్. వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

జోహార్ ఇందిరమ్మ
ఆశయాల సాధనే మనందరి లక్ష్యం.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్



సికె.న్యూస్.బోథ్: ఈరోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌట గ్రామంలో బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ తో కలిసి సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణి చేసిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు అన్నారు.

బోథ్ మండలం కౌట గ్రామానికి చెందిన సింగడి శ్రావణిల్ రెడ్డి గారు ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్స పొందుతున్న నేపథ్యంలో, చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారిని ఆశ్రయించారు.దీంతో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన డాక్టర్ నరేష్ జాదవ్ , సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. తాజాగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కు మంజూరు కావడంతో ఈరోజు బోథ్ మండలం కౌట గ్రామంలోని శ్రవణీల్ రెడ్డి నివాసానికి వెళ్లి సింగడి శ్రావణిల్ రెడ్డి భార్య నిఖిత గారికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని అన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.

ప్రజలకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ఆరోగ్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోత్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపుల సత్యనారాయణ , బోత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు భోజన్న , బోత్ ఆత్మ కమిటీ చైర్మన్ రాజు యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పశుల చంటి , బోత్ గ్రామ సర్పంచ్ కురుమే మహేందర్, సోనాల మండలాధ్యక్షులు పోతన్న , గుడి హత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దౌలత్ రావు ,కౌటా గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్ రెడ్డి రాజు రెడ్డి గారు, సింగడి నర్సా రెడ్డి, చిలకండి రవి నాయిది శ్రీనివాస్, గంగయ్య, లెనిన్ రెడ్డి,మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో ఆసరా పెన్షన్ల పంపిణీ.

- దశాబ్దాలుగా ఎదురు చూపులకు శుభం పలికిన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం. పీపుల్స్ మార్చ్
- పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీనీ నెరవేర్చిన వైనం.
- అర్హుల కళ్ళల్లో ఆనందం- పల్లెల్లో పండగ వాతావరణం



మధిర నవంబర్ 19(సికె న్యూస్). మధిర మండలం తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన ఒంటరి మహిళలకు వితంతువులు వికలాంగులకు ఆసరా పెన్షన్ అధికారిక మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ షేక్ కన్నా సాహెబ్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ సూర్యదేవర వెంకటేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ మెంబర్లతో కలిసి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల్లో ఎంతోమంది వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు ఆసరా పెన్షన్ కోసం ఎదురుచూసినా దక్కని ఫలితం ప్రజా ప్రభుత్వం అమల్లోకి వచ్చిన కొన్ని నెలల్లోనే అర్హులకు ఆసరా పెన్షన్ ఇవ్వడం వారి కుటుంబాలకు మెరుగైన ఆర్థిక వెసులుబాటు కలగు తుందని తద్వారా ఒకరి మీద ఆధారపడి జీవించాల్సిన పరిస్థితి లేకుండా ఉంటుందని అన్నారు. ఆనాడు పాదయాత్రలో భాగంగా భట్టి విక్రమార్క ఇచ్చిన హామీని నెరవేర్చి పాదయాత్రలో ప్రభుత్వ అమల్లోకి వస్తే నెరవేరుస్తామన్న హామీలన్నిటిని నెరవేర్చుకుంటూ ప్రజా రంజక పరిపాలన అందిస్తూ రామరాజ్యంగా ప్రజల యొక్క మన్ననా లను పొందుతున్నదని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లుభట్టివిక్రమార్కకి, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ నల్లమల రామ్మోహన్రావు బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య కాశీబోయిన అరుణా శేషు కుమార్ మేడేపల్లి భవాని శివకుమార్ షేక్ బికార్ అద్దంకి జయరావు పారుపల్లి కోటయ్య తదితరులు పాల్గొన్నారు

ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన



సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు (జి కళ్యాణ్) నవంబర్ 19.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో సుభాష్ నగర్,మొండితోగు,మసివాగు, ముత్తారపు కట్ట గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు స్వర్గీయ ఇంధీరా గాంధీ, రాజీవ్ గాంధీ కలలు కన్నట్లుగా గ్రామ స్వరాజ్యమే మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం-ఎమ్మెల్యే కనకయ్య ఇంధీరా గాంధీ జయంతి సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో రాష్ట్రంలోని ప్రతి కుటంబానికి ఇంధీరా కుటుంబ భీమా పధకం ప్రారంభిస్తున్నాం ప్రతి ఇంట్లో మహిళ సోదరిమణుల పేరుతోనే సంక్షేమ పధకాలు అమలు చేస్తున్నాం గ్రామాల అభివృద్ధికి పాలకవర్గాలు కృషి చేయాలి,గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి ఇల్లందు మండలం పర్యటనలో భాగంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాఘబోయినగూడెం గ్రామ పంచాయితి నారయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వీఆర్ఏ ఫాఠశాల భవనానికి శంకుస్థాపన భూమి పూజ చేసి మొండితోగు గ్రామపంచాయితి,ధర్మాపురం గ్రామాలలో నూతనంగా మహిళ సాధికరత కోరకు ప్రజా ప్రభుత్వం నిర్మించిన మహిళ సంఘం భవనాలను ప్రారంభించి సుభాష్ నగర్,మసివాగు,ముత్తారపుకట్ట గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితి పరిపాలన భవనాలను ప్రారంభించిన ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు మండలం కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మండల రామమహేష్ ఇల్లందు పురపాలకం వైస్ చైర్మెన్ పెండేల రాజు,పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బోళ్ళ సూర్యం,జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి ఎట్టి హరిక్రిష్ణ,దిశ కమిటి సభ్యురాలు బానోత్ శారద, సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము,సర్పంచులు ఈసాల సురేష్,వల్లాల మంగమ్మ,గొగ్గెల విజయకుమారి,మూడు సరస్వతి,ధారవత్ సరోజ, ధనసరి స్రవంతి,మెచ్చా సాయమ్మ,పాయం లలిత,కోఅప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి,నాయకులు కాకటి భార్గవ్,తాటి భిక్షం,మూతి క్రిష్ణ,పూనెం సురేందర్,పాయం క్రిష్ణ ప్రసాద్,కల్తీ పద్మ,ఉప సర్పంచ్ అరెం కిరణ్,ఊరుకొండ ధనుంజయ్, ఆలేటి నాగేశ్వరరావు,ప్రసన్నకుమార్ యాదవ్,వడ్లముడి శ్రీను,దండుగుల శివ,దనసరి రాజు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు

మధిర మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు శుభవార్త

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు నవంబర్ 20 నుంచి ప్రారంభం

మధిర నవంబర్ 19(సికె న్యూస్)మధిర పట్టణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తోంది. ఈ పథకంలో భాగంగా మధిర మున్సిపాలిటీలో నవంబర్ 20, 2026 నుండి వార్డుల వారీగా ప్రత్యేక నమోదు కార్యక్రమం ప్రారంభించబడుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

పథకం ముఖ్యాంశాలు:

ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ.

కుటుంబంలో బీమా చేయబడే వ్యక్తి వయస్సు 18--59 సంవత్సరాల మధ్య ఉండాలి.

కుటుంబంలో సంపాదించే వ్యక్తి వివరాలను నమోదు చేయాలి.

బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది.

నమోదు ప్రక్రియను అధికారులు వార్డులలో నిర్వహిస్తారు.

నమోదుకోసంతీసుకురావాల్సిన పత్రాలు:

బీమా చేయబడే వ్యక్తి ఆధార్ కార్డు, నామినీల ఆధార్ కార్డులు రేషన్ కార్డు / రాఖితీ ఖీూజ కార్డు,ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్,కుటుంబ సభ్యుల వివరాలులి

మధిర మున్సిపాలిటీలో మొదటి విడతగా 20-11-2026న 4వ వార్డులో నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం వార్డుల వారీగా నమోదు శిబిరాలు నిర్వహించబడతాయి. ప్రజలు తమకు కేటాయించిన నమోదు కేంద్రానికి అవసరమైన పత్రాలతోహాజరైఈసదుపాయాన్ని ,వినియోగించుకోగలరు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబానికి రూ.5 లక్షల



జీవిత బీమా రక్షణ పొందాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. చైర్ పర్సన్, కమిషనర్, మరియు పాలక వర్గం, మధిర మున్సిపాలిటీ.

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు





మధిర నవంబర్19(సికె న్యూస్)మాజీ ప్రధానమంత్రి, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లుబిఆధ్వర్యంలో ఇందిరాగాంధీబి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీబి దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని, దేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు, దేశ అభివృద్ధికి ఆమె అందించిన నాయకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా కార్యదర్శిమిర్యాలవెంకటరమణ గుప్తామార్కెట్ కమిటీ డైరెక్టర్అద్దంకి రవికుమార్బి, సర్పంచులుహరినాథ, ఆయేషా కమల్ భూక్యా నాగేశ్వరరావు కౌన్సిలర్లుషేక్ రషిదున్ , నకిరేకంటి రాజేశ్వరికాంగ్రెస్ పార్టీ నాయకులుపత్తేపరపుసంగయ్యదుంప వెంకటేశ్వరరెడ్డి తన్నీరు రామకృష్ణసామినేనిరామనాధం-

మోదుగుబాబుదోర్నాలనాగమురళిలక్ష్మారెడ్డికోటా డేవిడ్ బిబిట్రా ఉద్దండయ్యబాలునాయక్,జాకీర్ హుస్సేన్ తోట సాయిబి, దూదేకుల జానీవీవీఎస్ నాయుడురవి,లింగంపల్లి అప్పారావు,సాహూగద్దల రాజా, కొంగరరవి,కోటరామారావుతదితరులు పాల్గొన్నారు.

మాటూరు ఉన్నత పాఠశాలలో పిల్లలపై లైంగిక నేరాల నుండి రక్షణ చట్టంపై అవగాహనా సదస్సు

- ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి చెరుపల్లి శ్రీహరి
- సీడీపీఓ జి కృష్ణశ్రీ, సూపర్వైసర్ అన్నపూర్ణ



మధిరనవంబర్19(సికె న్యూస్). మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పిల్లలపై లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం (ూూజూూ ూూష్) పై అవగాహనా సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి చెరుపల్లి శ్రీహరి హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు మంచి స్పర్శ, చెడు స్పర్శల గురించి తెలుసుకోవాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు చెప్పాలని సూచించారు. పిల్లల భద్రతే అందరి బాధ్యత అని, చట్టం పిల్లలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఈ సదస్సులో సీడీపీఓ జి. కృష్ణశ్రీ సూపర్వైజర్ అన్నపూర్ణ పాల్గొని, పిల్లల హక్కులు, రక్షణ చర్యలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్ వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.?

నూతన అలువేల్మంగా నాయకి సమేత దశావతార మరియు ధ్వజస్తంభ,నవగ్రహా పునఃప్రతిష్ఠ మహోత్సవానికి బాసు హనుమంతు నాయుడు కి ఆహ్వానం....

ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన వెంకటాపురం,పాగుంట, కొండాపురం గ్రామ నాయకులు




సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో పాగుంట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 22-11-2026 తేదీన నిర్వహించే ధ్వజస్తంభ,నవగ్రహా పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు కి గ్రామ పార్టీ శ్రేణులు ఆహ్వాన పత్రికను అందజేసి, ఆహ్వానించారు.....

ఈ కార్యక్రమంలో సోమశేఖర్ ఈరెడ్డి, జాంపల్లి భరత్ సింహారెడ్డి,కావలి గోపి,నక్క రవి,గోవిందు, ముని మౌర్య,వెంకటేష్ యాదవ్, సుభాష్ రంగారెడ్డి,గోనెల స్వామి,వీరేష్,భాస్కర్,ప్రహ్లాద్,నరసింహులు,ఆకాష్,హరి, కృష్ణ, మోహన్, భీమేష్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

పాద్దుటూరు గ్రామంలో ఘనంగా జరిగిన మహా పడిపూజ కార్యక్రమం.





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రొద్దుటూరు గ్రామంలో నిన్న రాత్రి జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి నగర సంకీర్తన కార్యక్రమం గ్రామ పెద్దలు

పెంట్యాల పుల్లయ్య స్వామి వారి శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఉలి విశ్వనాథం గురు స్వామి వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అత్యంత భారీ ఎత్తున అయ్యప్ప స్వాముల గానామృతం మధ్య అత్యంత వైభవంగా ఎంతో కనులు విందుగా

శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు భక్తులు వేలాదిగా పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి వారి తీర్థ ప్రసాదములను స్వీకరించి అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు అయినారు

బాలల హక్కుల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

। ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి.





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.. నవంబర్.19. బాలల హక్కులపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించి హక్కులకు భంగం కలగకుండా అప్రమత్తం చేయాలని సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అంగన్వాడీ టీచర్లు నిర్మల జ్యోతి, ఉమామహేశ్వరి ,సులోచన ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాలలో సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్ళవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ,పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. యుక్త వయసు బాలికలు తీసుకునే ఆహారం గురించి వివరించారు. బాల కార్మికులను, బాల్యవివాహాలు జరుగుతున్నట్టు గుర్తించిన వెంటనే హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ తదితర మాధ్యమాలలో అపరిచిత వ్యక్తుల నుంచి అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. సెల్ఫోన్లో వలన కలుగుతున్న పలు అనర్థాలను తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు చెప్పవద్దని విజ్ఞతతో వ్యవహరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రజియా బేగం, ఉప సర్పంచ్ చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురం గ్రామంలో పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ



మధిర నవంబర్ 19(సికె న్యూస్)మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సహకారంతో (మునగాల) కృష్ణాపురం గ్రామంలో ఒంటరి మహిళ, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయించి అట్టి మంజూరు పత్రాలను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అర్హులకు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, వెంకటాపురం గ్రామ సర్పంచ్ పరుచూరి హరినాథ్, ఉప సర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్రావు,అద్దంకి రవికుమార్, పంచాయతీ సెక్రటరీ, వార్డ్ మెంబర్ జరపల రమేష్, కర్నాటి శ్రీనివాసరావు,జాకీర్, జానీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ కి నివాళిలిఅర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.భారత ఉక్కు మహిళ భారతదేశపు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చింతకాని మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ఈ సందర్భంగా భారత దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తి శ్రీమతి ఇందిరా గాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నన్నక శ్రీనివాసరావు ,కొప్పుల గోవిందరావు సర్పంచ్ కిలారి మనోహర్ ,దేవస్థానం చైర్మన్ ఎడ్లపల్లి శ్రీనివాసరావు, లోయ ఉపేందర్ ఏఎంసీ డైరెక్టర్లు బండెల నాగార్జున ఎస్కే కాసిం నాయకులు ఆలస్యం బసవయ్య బండి సైదేశ్వర రావు రమేష్ సట్టు వెంకటేశ్వర్లు పెంటేల అప్పారావు అజయ్ పర్సగాని సతీష్ చిన్నప్ప సుభాని బ్రహ్మచారి రాము లెనిన్ బాబు శీలం శీను జోగారావు వెంకటేశ్వర్లు రాజేష్ వెంకటేష్ వసంతరావుతదితరులు పాల్గొన్నారు

ఉక్కు మహిళ ఇందిరాగాంధీకి ఘన నివాళులు

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 109వ జయంతి వేడుకలు

సీకే న్యూస్, మండల ప్రతినిధి షేక్ రహీం:భారతదేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను ములుగు జిల్లా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
విక్రాంత్ బాబు నేతృత్వంలో వేడుకలు
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకర్లపూడి విక్రాంత్ బాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె సేవలను స్మరించుకున్నారు.
దేశ అభివృద్ధికి ఆమె సేవలు చిరస్మరణీయం
దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. హరిత విప్లవం, బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన, దేశ సమగ్రత పరిరక్షణలో ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని పేర్కొన్నారు. ఆమె చూపిన ధైర్యం, దృఢ సంకల్పం నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



కార్యకర్తల్లో ఉత్సాహం
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కలిసి పని చేయాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.
ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెన్నం ఎల్లయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాధరాజు, నాగారం ఉపసర్పంచ్ మందపాటి సుబ్బరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లడి ఆదినారాయణ, కాకర్లపూడి కళ్యాణ్, ఎస్.కె ఖాజావలి, ఎస్.కె షాబీర్ పాషా, దాట్ల వాసు బాబు, అనుముల సంజీవ, దాసరి సత్యనారాయణ, గుద్దేటి వెంకటేశ్వర్లు, చెన్నం మోహన్ రావు, చెన్నం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశం



అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తున్న నాయకుడు సీఎం ...

ఇందిరమ్మ బీమా ప్రతి కుటుంబానికి జీవిత బీమా 5 లక్షల రూపాయలు పథకం...

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలోని చేయూత పింఛన్లు పంపిణీ ప్రజా పాలన ప్రభుత్వం లో భాగంలో మల్దకల్ మండలం 760 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులు 760 మందికి ఒంటరి మహిళ, వితంతువులు, వికలాంగులు నూతన పింఛన్లు ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు..
ఎమ్మెల్యే మాట్లాడుతూ ...
తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అదే విధంగా ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.
పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ, సన్నాలకు బోనస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం ఎలానో ప్రభావంతో సరైన సమయంలో వర్షాలు రాక రైతులకు ఎన్నో ఇబ్బందులు కలవడం జరిగింది అయినా కూడా ర్యాలంపాడు రిజర్వాయర్ రైతులకు రెండు పంటలకు నీళ్లు అందించడం జరిగింది. అదేవిధంగా గ్రామాలలో మహిళలు నీటిని వృధా చేయరాదని సూచించారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన పురస్కరించుకొని ఇందిరమ్మ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే సంక్షేమ పథకం 5 లక్షల రూపాయలను నేటి నుంచి ఈ సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది నామినీకి ఒకరు ఇద్దరు కూడా పెట్టుకోవడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడుకున్నప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.నెలనెలా కొంత ఆర్థిక సాయం అందితే ఆత్మగౌరవంతో జీవించవచ్చని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వృద్ధులు, మహిళలు, ఇతర అర్హులైన పేదలకు ప్రభుత్వం ఆసరాగా నిలిచేందుకు సీఎం నేతృత్వంలోని ప్రభుత్వం కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసిందన్నారు. గద్వాల నియోజకవర్గంలో 5 వేలు పైగా నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు సీఎం, మంత్రులు సహాయం సహకారాలతో భవిష్యత్తులో గద్వాల్ నియోజకవర్గం ఇన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, సీనియర్ నాయకులు సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ విష్ణు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు తూమ్ కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు వెంకటన్న, శేషం పల్లి నరసింహులు, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సవారన్న, శివరాం రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భరత్ రెడ్డి, జీవన్ రెడ్డి, నారాయణ, రాముడు, జయ రాములు, గోపాల్, చిన్న రాములు, నరసింహులు, ఆంజనేయులు, భాస్కర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, రంజిత్, నరేందర్, నాయకి మధు, యువ నాయకులు ప్రవీణ్ తిమ్మప్ప, మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని గ్రామం లో మంజూరేనా పెన్షన్ పత్రాలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వికలాంగులు వితంతువులు వృద్ధులు చేనేత గీత కార్మికుల పెన్షన్ దారులకు పెన్షన్ పత్రాలను ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పిస్తూ చింతకాని గ్రామంలో స్టేషన్ సెంటర్ నందు పెన్షన్ మంజూరైన వారికి పత్రాలను అందజేయడం జరిగింది
ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కన్యబోయిన గోపి యాదవ్ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు
బి ఎల్ వోలు ఎస్.కె కాసిం లగడపాటి జోగారావు
చింతకాని మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు కొప్పుల గోవిందరావు నన్నక శ్రీనివాసరావు ఆలస్యం బసవయ్య బండెల నాగార్జున తాళ్లూరి రమేష్ వనం చిన్నప్ప సట్టు వెంకటేశ్వర్లు లెనిన్ కూరపాటి రాము లోయ ఉపేందర్ పెంట్యాల అప్పారావు ప్రొద్దుటూరు చారి పెద్ద గౌండ్ల వెంకటనారాయణ సుభాని పరచగాని సతీష్ శీలం శ్రీనివాసరావు బండి రమణ వనం చిన్నప్ప ఆర్కే చౌదరి వసంతరావు షేక్ వద్దండు మరియు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

చందానగర్ పరిధిలో నిఘా నేత్రాల ప్రారంభోత్సవం.. ముఖ్య అతిథిగా హాజరైన సీపీ డాక్టర్ ఎం. రమేష్



నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం

పోలీస్ శాఖ చొరవపై స్థానికుల హర్షం

సీకే న్యూస్ ప్రతినిధి: బొర్రా రాజు శేరిలింగంపల్లి

హైదరాబాద్, చందానగర్:
నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీటీవీ (జఙుఎ) కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ (ఖూూ) గారు, గౌరవ అతిథిగా శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్ (ఖూూ) గారు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం కంట్రోల్ రూమ్ ద్వారా కెమెరాల పనితీరును, దృశ్యాల స్పష్టతను అధికారులు పరిశీలించారు.

సామాన్యులకు భరోసానిస్తున్న నిఘా నేత్రాలు:
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక కాలనీ వాసులు మాట్లాడుతూ పోలీస్ శాఖ తీసుకున్న ఈ చొరవ పట్ల తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. కాలనీలు, ప్రధాన కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎంతో భద్రత, ధైర్యం లభిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులు ముగించుకుని ప్రయాణించే వారికి, ఇళ్లలో ఉండే మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులకు ఈ కెమెరాలు ఒక అదృశ్య రక్షణ కవచంలా పనిచేస్తాయని అభిప్రాయపడ్డారు. నేరం జరిగిన తర్వాత నిందితులను పట్టుకోవడం కంటే, అసలు నేరాలు జరగకుండా ముందస్తుగానే అరికట్టడంలో నిఘా నేత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, దీనివల్ల అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పోలీసులకు పూర్తి సహకారం అందిస్తాం:
'నేను సైతం' వంటి కార్యక్రమాల ద్వారా సామాన్య ప్రజలను కూడా భద్రతా వ్యవస్థలో భాగస్వాములను చేస్తూ, కాలనీల రక్షణ కోసం ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన సీపీ డాక్టర్ ఎం. రమేష్ గారికి, డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్ గారికి మరియు చందానగర్ పోలీస్ సిబ్బందికి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేవలం కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా, వాటి నిరంతర నిర్వహణలో మరియు విద్యుత్, ఇంటర్నెట్ వంటి సదుపాయాల కల్పనలో పోలీస్ శాఖకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్థానికులు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో చందానగర్ సీఐ, ఎస్సైలు, ఇతర పోలీస్ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, సభ్యులు మరియు స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కుంభ్రం భీం ఆదివాసి కమ్యూనిటీ భవనం భూమి పూజ



సికె న్యూస్ నవంబర్ 19 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసి సభలు సమావేశాలకు మరియు ఇతర కార్యక్రమాలకు స్థానిక మంత్రివర్యులు డాక్టర్ దనసరి సీతక్క గారు 1.50 (ఒక కోటి 50 లక్షల) రూపాయలతో కుంభ్రం భీం కమ్యూనిటీ భవనానీకి భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు స్థానిక సర్పంచ్ దొర పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారుఅనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో ఆదివాసుల కోసం ఒక భవనం ఉండాలని తుదుందెబ్బ ఇతర ఆదివాసి సంఘాల అభిప్రాయం మేరకు మంత్రి గారు మంజూరు చేయడం పై ఆదివాసి సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమం లో ూజ ణజు పుల్లయ్య ూజు వాసం ఎర్రయ్య ఆదివాసీ సంఘాల నాయకులు పూనేం సందీప్ కుమార్ మల్లెల సారయ్య కుంజ నర్సింగ రావు కల్తీ నరేష్ సిద్దబోయిన భాస్కర్ స్థానిన సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ కంగాల నాగేశ్వర్ రావు వార్డ్ మెంబర్ కంగాల సూరయ్య గ్రామ దొర ఇర్ప ముత్తయ్య గుమ్మడి సమ్మయ్య వజ్జ బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రూప్ సింగ్ వజ్జ సారయ్య ఇర్ప రాజేశ్వర్ లావణ్య వెంకన్న కంగాల వెంకన్న ఆదివాసీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

- రేషన్ కార్డు నిబంధన లేదు
- 18-59 ఏళ్ల వయస్సు వారు అర్హులు
- 20 నుండి పంచాయతీల్లో దరఖాస్తుల స్వీకరణ
- కొత్తగూడ తహసీల్దార్ కె. రాజు వెల్లడి



సికె న్యూస్ నవంబర్ 19మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి
మహబూబాబాద్/కొత్తగూడ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా లభిస్తుందని కొత్తగూడ తహసీల్దార్ కె. రాజు తెలిపారు.ఈ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదని తహసీల్దార్ స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల్లో 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఒకరికి ఈ బీమా సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అర్హులు ఈ నెల 20వ తేదీ నుండి తమ సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కొత్తూరులో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన ఎల్లారం శేఖర్ రెడ్డి

- దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి
- హాజరైన మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 19: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని భారత మాజీ ప్రధాని,ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం,శేఖర్,రెడ్డి,కొనియాడారు.ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్ హాజరై,పూలమాలలువేసి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇందిరా గాంధీ ధైర్యసాహసాలు,దృఢమైన నాయకత్వం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని,వారుఅన్నారు.బ్యాంకుల జాతీయీకరణ,హరిత విప్లవానికి ప్రోత్సాహం,పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలు దేశ ఆర్థిక, సామాజిక రంగాలపై చెరగని ముద్ర వేశాయని వారు గుర్తుచేశారు.దేశ ఐకృత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందురి శ్రీనివాస్,చిలకమర్రి నరసింహ,పీర్లగూడెం మహేష్ గౌడ్,గోవింద్ నాయక్,ఎమ్మే శ్రీశైలం,చింత సాయి తేజశ్వర్, ఆంజనేయులు గౌడ్,చంద్రశేఖర్ రెడ్డి,నరసింహ గౌడ్,కృష్ణ,బాసు నాయక్,హస్సన్,తుప్పర బాలరాజు,జానిగే శివ, పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్,చిలకమర్రి రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ తాండలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలకం
- గ్రామీణ ప్రాంతాల్లో విద్య, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 19: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని మల్లాపూర్ తాండలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు అందించే సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు బాల్యం నుంచే నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ఎదుగుదలకు, ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు మెరుగైన విద్యా, ఆరోగ్య సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి మేక గూడా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అంబాటి ప్రభాకర్ చేగూర్ బ్యాంక్ చైర్మన్ పసుల బుచ్చయ్య మల్లాపూర్ మాజీ సర్పంచ్ సుజాత శ్రీను నాయక్ ఉపసర్పంచ్ శంకర్ నాయక్ వార్డు సభ్యులు రవి నాయక్ శ్రీను నాయక్ సునీత లక్ష్మి బుగ్గమ్మ అంజలి గ్రామస్తులు దశరథ్ పాండు కుమార్ నరసింహ జగదీష్ నరేష్ లక్ష్మణ్ రాజు మహేందర్ నారాయణ శివ రాజేందర్ సిద్ధులు మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

126 మంది లబ్ధిదారులకు పింఛన్లు పత్రాలు మరియు 4 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సితక్క

మారుమూల గిరిజన గ్రామాలకు సంక్షేమ పథకాలు చేరవేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం -- మంత్రి సితక్క

సి కే న్యూస్ నవంబర్ 19 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: దుర్గం మురళి :ఈరోజు గంగారం మండల కేంద్రంలోని నిర్వహించిన పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మంత్రి సితక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 126 మంది లబ్ధిదారులకు పింఛన్లు మరియు 4 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి
చేతుల మీదుగా పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి సితక్క మాట్లాడుతూ...
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడం అభినందనీయమని అన్నారు.
అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు.
రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాలైన కోమట్లగూడెం బావురుగోండ పూనుగోండ్ల వంటి గ్రామాలకు సైతం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి అన్నారు.
ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,





కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో రూ.95 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



- గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యేకు గజమాలతో ఘన స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా
- మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అర్హులై చేయూత దారులకు పింఛన్ల పంపిణీ

షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి , నవంబర్ 19:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గూడూరు గ్రామంలో పర్యటించి సుమారు రూ. 95 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా, బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం డ్వాక్రా మహిళా,సంఘం,భవనాన్నిప్రారంభత్వం,చేశారు,అనంతరం, అర్హులైన,లబ్ధిదారులకు చేయూత పింఛన్లను పంపిణీ చేశారు.పింఛన్లు,అందుకున్న,లబ్ధిదారులు,ఎమ్మెల్యేకుకృతజ్ఞత లు,తెలిపారు.అనంరం ఎమ్మెల్యే,మాట్లాడుతూ,షాద్‌నగ ర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. మహిళల సౌకర్యార్థం గూడూరులో డ్వాక్రా మహిళా భవనం నిర్మించడం జరిగిందని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు తన దృష్టికి,తీసుకొచ్చిన,సమస్యలనుదశలవారీగా,పరిష్కరిస్తామని తెలిపారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామం మల్లాపూర్ మల్లాపూర్ తండా మక్తగూడ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి విలేజ్ సెక్రటరీ దీపిక గౌడ్ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ కొత్తూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్కాపురం మల్లేష్, కొత్తూరు మండల బీసీ అధ్యక్షుడు పెండ్లిమడుగు అరవింద్ గౌడ్, మేక గూడా సహకార బ్యాంకు చైర్మన్ అంబటి ప్రభాకర్, చంద్రపాల్ రెడ్డి పశువుల బుచ్చయ్య గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా గూడూరు ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం వార్డు మెంబర్లు మీసాల సప్నా సదానందం గట్టు లక్ష్మీ చంద్రయ్య మైలారం దయానందు మైలారం దేవేందర్ మోడీ దర్శన్ వినోద గుండు జ్ఞానేశ్వర్ గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్వకొల్లు సిద్ధు గౌడ్, మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు, మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడు నరసింహారెడ్డి, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ గబ్రు చౌహన్ నాయక్ బాసు నాయక్ గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి మక్తగూడ ఉప సర్పంచ్ ఎలగని రాములు గౌడ్ సిద్ధార్థ రెడ్డి దయ్యాల మల్లేష్ చేగూర్ బ్యాంక్ మాజీ కోపరేట్ నెంబర్ మున్నూరు పద్మారావు చిలకమర్రి నరసింహ గూడూరు గ్రామ సెక్రెటరీ మక్తగూడ గ్రామ సెక్రెటరీ తీగాపూర్ గ్రామ సెక్రెటరీ డ్వాక్రా మహిళలు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటింటా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి షెడ్యూల్ విడుదల

ఏన్కూరు మండలంలోని 25 గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ.. ఆన్‌లైన్ నమోదు

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు నవంబర్ 19 2026: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటింటా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ఏన్కూరు మండలంలో అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. ఈ పథకానికి సంబంధించి గ్రామాల వారీగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఇందుకోసం గ్రామాల వారీగా తేదీలను, బాధ్యతలు నిర్వహించే అధికారుల పేర్లను ఖరారు చేశారు.
మండలంలోని 25 గ్రామాల్లో నవంబర్ 20 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగనుంది. నవంబర్ 20, 21 తేదీల్లో భగవాన్ నాయక్ తండా, సూర్యతండా, పీకే బంజర గ్రామాల్లో ప్రారంభం కానుంది. అనంతరం ములపోచారం, ఎర్రబోడు తండా, తిమ్మారావుపేట, రాజా లింగాల, రాయమాదారం, కోదండరామపురం, శ్రీరాంపురం, అరికాయలపాడు, బురద రాఘవాపురం, జన్నారం, రేపల్లెవాడ, గార్లఒడ్డు, నూకలంపాడు, భద్రుతండా, నాచారం, హిమాంనగర్, కేసుపల్లి, మెడేపల్లి, ఏన్కూరు తదితర గ్రామాల్లో నిర్దీత తేదీల్లో ఈ ప్రక్రియ నిర్వహించనున్నారు.
గ్రామాల వారీగా బాధ్యతలు నిర్వహించే సిబ్బందిని కూడా నియమించారు. సంబంధిత తేదీల్లో గ్రామాల ప్రజలు తమ దరఖాస్తుల సమర్పణకు సిద్ధంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకానికి సంబంధించిన ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు.
గ్రామాల వారీగా పూర్తి షెడ్యూల్:
గ్రామం
దరఖాస్తుల స్వీకరణ తేదీలు
1 భగవాన్ నాయక్ తండా నవంబర్ 20--21
2 సూర్యతండా నవంబర్ 20--21
3 పీకే బంజర నవంబర్ 20
4 కోదండరామాపురం నవంబర్ 21
5 రాయమాదారం నవంబర్ 20--21

CK NEWS ame / Ward	Households to be Intimated / Ward	Supervisory officer Details	Schedule Date From	Schedule Date To
1	Arikayalapadu	235	B Bhaskar Rao	27.11.2026	28.11.2026
2	Bhadruthanda	453	B Bhaskar Rao	07.12.2026	09.12.2026
3	Bhagavan Nayak Thanda	314	B Bhaskar Rao	20.11.2026	21.11.2026
4	Burda Raghavapuram	605	P Sathyanarayana	27.11.2026	01.12.2026
5	Enkuru	1513	P Sathyanarayana	02.12.2026	10.12.2026
6	Gangulanacharam	178	P Sathyanarayana	09.12.2026	10.12.2026
7	Garlavoddu	451	Shyam Kumar	03.12.2026	05.12.2026
8	Himamnagar(E)	324	Shyam Kumar	07.12.2026	08.12.2026
9	Jannaram	551	Shyam Kumar	30.11.2026	02.12.2026
10	Jannaram St Colony	280	Shyam Kumar	28.11.2026	30.11.2026
11	Kesupalli	415	SK Khadar Miya	27.11.2026	30.11.2026
12	Kodandaramapuram	172	SK Khadar Miya	21.11.2026	21.11.2026
13	Medepally	170	SK Khadar Miya	10.12.2026	10.12.2026
14	Mulapocharam	224	P Sridevi	23.11.2026	26.11.2026
15	Nacharam	359	P Sridevi	07.12.2026	09.12.2026
16	Nukalampadu	347	P Sridevi	01.12.2026	02.12.2026
17	P.K.Banjara	155	P Sridevi	20.11.2026	20.11.2026
18	Raimadaram	278	Bhavani	20.11.2026	21.11.2026
19	Raja Lingala	255	Bhavani	23.11.2026	26.11.2026
20	Repallewada	434	Bhavani	03.12.2026	05.12.2026
21	Sriramgiri	474	Bhavani	26.11.2026	28.11.2026
22	Suryathanda	372	Bakkamma	20.11.2026	21.11.2026
23	Timmaraopeta	539	Bakkamma	23.11.2026	27.11.2026
24	Tutikalinganna Peta	1024	Bakkamma	30.11.2026	05.12.2026
25	Yerraboduthanda	212	Bakkamma	23.11.2026	25.11.2026

6 ములపోచారం నవంబర్ 23--26
7 రాజా లింగాల నవంబర్ 23--26
8 ఎర్రబోడు తండా నవంబర్ 23--25
9 తిమ్మారావుపేట నవంబర్ 23--27
10 శ్రీరాంగిరి నవంబర్ 26--28
11 అరికాయలపాడు నవంబర్ 27--28
12 బురద రాఘవాపురం నవంబర్ 27 -- డిసెంబర్ 1
13 కేసుపల్లి నవంబర్ 27--30
14 జన్నారం ఎస్టీ కాలనీ నవంబర్ 28--30
15 జన్నారం నవంబర్ 30 -- డిసెంబర్ 2
16 తూటికలింగన్నపేట నవంబర్ 30 -- డిసెంబర్ 5
17 నూకలంపాడు డిసెంబర్ 1--2
18 గార్లఒడ్డు డిసెంబర్ 3--5
19 రేపల్లెవాడ డిసెంబర్ 3--5
20 హిమాంనగర్ (ఈ) డిసెంబర్ 7--8
21 భద్రుతండా డిసెంబర్ 7--9
22 నాచారం డిసెంబర్ 7--9
23 గంగులనాచారం డిసెంబర్ 9
24 ఏన్కూరు డిసెంబర్ 2--10
25 మెడేపల్లి డిసెంబర్ 10

యలమంచి వెంకటఅప్పయ్య కు నివాళులర్పించిన కర్నాటి రామారావు



మధిర నవంబర్ 19(సికె న్యూస్)యలమంచి వెంకటఅప్పయ్య సంస్మరణ సభ కార్యక్రమం మధిర పట్టణంలోని నందిగామ బైపాస్ రోడ్డు లోని సిరి సంపద అపార్ట్మెంట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి రామారావు యలమంచి వెంకటఅప్పయ్య
చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యలమంచి వెంకటఅప్పయ్య చేసిన మంచి పనులు, సమాజంలో ఆయనకు ఉన్న పరిచయాలు, అందరితో కలిసిమెలిసి ఉండే విధానాన్ని స్మరించుకున్నారు. ఆయనతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆయన మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం
యలమంచి వెంకటఅప్పయ్య
కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ పరుచూరి హరినాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు యలమంచి శివ, పోతినేని కృష్ణ, వానిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

పేకాట స్థావరాలపై చిన్నంబావి పోలీసుల మెరుపు దాడి

- 10 మొబైల్ ఫోన్లు, రూ.18, 200 నగదు స్వాధీనం
- పేకాట ఆడుతున్న పలువురు వ్యక్తులు పోలీసుల అదుపులోకి



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండల పరిధిలో కాశిరెడ్డి వాగులో పేకాట స్థావరాలపై చిన్నంబావి పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. పేకాట కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే దిశగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక చర్యలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న పలువురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దాడుల సందర్భంగా 10 మొబైల్ ఫోన్లతో పాటు రూ.18,200 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వహణకు సంబంధించిన వివరాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మండల పరిధిలో ఎక్కడైనా పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని పోలీసుల చర్యలు స్పష్టం చేస్తున్నాయి. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి జూదాలకు పాల్పడి కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టుకోవద్దని పలువురు సూచిస్తున్నారు. పేకాట స్థావరాలపై పోలీసుల ఆకస్మిక దాడులతో జూదగాళ్లలో గుబులు మొదలైంది. చిన్నంబావి మండల పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రామన్ గౌడ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, డయల్ 112పై అవగాహన



- కొత్తూరు సిహెచ్ఓ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆహాగాహన కార్యక్రమం
- కృష్ణవేణి టెక్నో స్కూల్ విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం
- విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి -- ఎస్ఐ గోపాలకృష్ణ

షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి , నవంబర్ 19:కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల్లో భాగంగా కొత్తూరులోని కృష్ణవేణి టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, డయల్ 112 సేవలు, విద్యార్థుల వ్యక్తిగత భద్రతపై కొత్తూరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ వేధింపుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వెల్లడించకూడదని తెలిపారు.అలాగే గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించి, విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్,112,సేవలను,వినియోగించుకోవాలని తెలిపారు.మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఈవ్‌టీజింగ్, వేధింపులకు పాల్పడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.విద్యార్థుల వ్యక్తిగత భద్రత, బాలల హక్కులు, పోక్సో చట్టం, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, ఆన్‌లైన్ భద్రత తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టాలపై, సామాజిక సమస్యలపై, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు.

మల్లాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు జీవిత పింఛన్ల పంపిణీ

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం
- గ్రామ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సికే న్యూస్ ప్రతినిధి నవంబర్ 19: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మల్లాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా లక్ష్యం అని అన్నారు ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందించడం కాంగ్రెస్ యొక్క లక్ష్యం అని అన్నారు గ్రామ సర్పంచ్ పింఛన్లని ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు ఎంతో భరోసానిస్తాయని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు., పింఛన్లు పంపిణీ ఈకార్యక్రమంలో పాల్గొన్న మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడు నరసింహారెడ్డి ఎంపీడీవో అరుంధతి మల్లాపూర్ సెక్రెటరీ కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు మేక గూడా కోపరేట్ బ్యాంక్ చైర్మన్ అంబాటి ప్రభాకర్ మల్లాపూర్ ఉపసర్పంచ్ స్వరూప మల్లాపూర్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరాగాంధీ త్యాగాలు, సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్
- ఎస్.బి. పల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 19: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం ఎస్ బి పల్లి గ్రామంలో దేశ సమగ్రత ఆత్మగౌరవం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు త్యాగాలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్ అన్నారు.కొత్తూరు మండలం ఎస్.బి. పల్లి గ్రామంలో భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లింగారం సురేష్ గౌడ్ నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎమ్మె వెంకటయ్య ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలగూడెం నర్సింహా గ్రామ వార్డు సభ్యులు,అంబటి మానస రమేష్,అంబటి నందు,ఇందిరమ్మ కమిటీ చైర్మన్ పిల్లోనిగూడెం హనుమంత్,ఎమ్మె పాండు,అంబటి విష్ణు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు చేయూత.. సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి!

- చర్ల గార్లపాడు గ్రామంలో చేయూత పింఛన్ల మంజూరు పత్రాల అందజేత.. సర్పంచ్ జి. రాముడు ఆధ్వర్యంలో కార్యక్రమం

మల్దకల్ నవంబర్ 19



:జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలో ఆదివారం అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో భరోసానిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ జి. రాముడు ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు, పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జములమ్మ మరియు పరశురామ స్వామి దేవస్థానము



గద్వాల టౌన్ (జమ్మిచేడు) జోగులాంబ గద్వాల జిల్లా.
బహిరంగ వేలములు 2027 సంవత్సరానికి...
తేదీ:19-11-2026-గురువారం రోజున శ్రీ జములమ్మ మరియు పరశురామస్వామి దేవస్థానమునకు సంబంధించిన బహిరంగ వేలములను దేవాదాయ ధర్మాదాయ శాఖ గద్వాల డివిజన్ పర్యవేక్షకురాలు శ్రీమతి వెంకటేశ్వరి గారి సమక్షంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ ఆర్ పురెంధర్ కుమార్ , ఆలయ సిబ్బంది ,గ్రామ పెద్దలు వివిధ వ్యాపారస్తుల సమక్షంలో నిర్వహించగా....
1. కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు కొరకై రూ " 10,00,000 /- ల విలువ గల డిపాజిట్లను"15"మంది డిపాజిట్లుగా చెల్లించగా నిర్వహించిన వేలం పాటలో శ్రీ శ్రీనివాసులు నివాసం జమ్మిచెడ్ గారు హెచ్చు పాట పాడి రూ,, 55,05000 /-లకు ఒక సంవత్సరము కాలపరిమితితో ఖరారు చేసుకున్నారు.
2. కొబ్బరి చిప్పల సేకరణ హక్కు కొరకై వేలం పాటను నిర్వహించగా ఇట్టి వేలంపాటకు రూ " 5,00,000 /- ల విలువగల డి.డి.లను "14"మంది డిపాజిట్లుగా చెల్లించగా నిర్వహించిన వేలంపాటలో శ్రీ బంగీ రవి ం / వెంకటన్న =/ జమ్మిచేడ్ గారు రూ" 13,15,000 /- లకు ఒక సంవత్సరం కాలపరిమితి కొరకై హెచ్చు పాట పాడి పాట ఖరారు చేసుకున్నారు.
3. ప్రసాదములు అమ్ముకొను హక్కు(లడ్డు పులిహోర) కొరకు నిర్వహించిన బహిరంగ వేలం యందు రూ " 4,00,000 /- ల విలువగల డీ.డీలను "09" మంది డిపాజిట్లుగా చెల్లించగా నిర్వహించిన వేలంపాటయందు శ్రీ మల్లయ్య ం/ బిచ్చయ్య నివాసం దామర చర్ల గారు రూ" 6,24,000 /- లకు హెచ్చు పాట పాడి పాట ఖరారు చేసుకున్నారు.
4. అమ్మవారి చీరలు సేకరణ మరియు అమ్ముకునే హక్కు కొరకు నిర్వహించిన బహిరంగ వేలం యందు రూ"2,00,000 /- ల విలువ గల డీ.డీలను "11"మంది డిపాజిట్ దారులు డిపాజిట్లుగా చెల్లించగా నిర్వహించిన వేలం పాట యందు శ్రీ శ్రీనివాసులు ం/ శివన్న గారు రూ " 5,16,000 /- లకు హెచ్చు పాట పాడి వేలం పాటను ఖరారు చేసుకున్నారు.
5. స్నానపు గదులు మరుగుదొడ్లు నిర్వహణ హక్కు కొరకై నిర్వహించిన బహిరంగ వేలం యందు 22 "మంది డిపాజిట్లు చెల్లించగా నిర్వహించిన వేలంపాట యందు శ్రీ మోహన్ గారు రూ "32,000 /-లకు హెచ్చు పాట పాడి పాట ఖరారు చేసుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు శ్రీమతి వెంకటేశ్వరి గద్వాల డివిజన్ పర్యవేక్షకురాలు, ఆలయ కార్యనిర్వాహణాధికారి లిశ్రీ ఆర్ పురేందర్ కుమార్ తెలిపారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న చేయూత.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం!

తప్పలమొరుసు గ్రామంలో ఘనంగా చేయూత పింఛన్ల పంపిణీ.. సర్పంచ్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్ల అందజేత!



గట్టు నవంబర్19: జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం తప్పలమొరుసు గ్రామంలో అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేసి సంక్షేమ పథకాల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు వారి జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. వయస్సు పైబడిన వారు, శారీరక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి!

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని సర్పంచ్ ఆశీర్వాదం పేర్కొన్నారు. గ్రామంలో అర్హత కలిగిన వారు ఎవరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు పింఛన్లు నెలవారీ ఆర్థిక సహాయంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కూడా అందిస్తున్నాయని, వృద్ధులు ఇతరులపై ఆధారపడకుండా తమ అవసరాలను తీర్చుకునేందుకు ఈ పింఛన్లు ఎంతగానో తోడ్పడుతున్నాయని అన్నారు.గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ ఆశీర్వాదం తెలిపారు.
ఈ కార్యక్రమంలో పింఛన్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులైన పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న చేయూత.. సంక్షేమ పథకాల అమలులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ!

గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేయూత పింఛన్ల ప్రొసీడింగ్‌ల పంపిణీ..



మల్దకల్ నవంబర్19: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతివానిపల్లి గ్రామ ప్రజల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిఅర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు చేయూత పింఛన్ల ప్రొసీడింగ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన చేతుల మీదుగా నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి పద్మ వెంకటేష్ నాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్ సమక్షంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

పేదలకు పింఛన్లే పెద్ద భరోసా.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి!

వృద్ధాప్యం, దివ్యాంగత్వం తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయి. ప్రతి నెలా అందే పింఛన్ సొమ్ము వారి నిత్యావసరాలకు, మందులు మరియు ఇతర వ్యక్తిగత అవసరాలకు ఉపయోగపడుతూ ఆర్థిక భద్రతను కల్పిస్తోంది. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పింఛన్లు మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వం సామాజిక భద్రతకు ప్రాధాన్యత ఇస్తోంది.ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పింఛన్ల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరినప్పుడే వాటి అసలైన ప్రయోజనం ప్రజలకు అందుతుందని, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేతన్న, వార్డు సభ్యులు మల్దకల్ పేపర్ హనుమంతు, నాగేంద్ర, తిమ్మప్ప నాయుడు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు. పింఛన్ల ప్రొసీడింగ్‌లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

సాలిడ్ ఎంటర్‌టైనర్‌తో కలుస్తాడట!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఇప్పుడు కాకా, విశ్వంభరలాంటి యాక్షన్, ఫాంటసీ సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. కానీ లేటెస్ట్‌గా ఇట్లు అర్జున సక్సెస్ ఈవెంట్‌లో మాట్లాడుతూ తాను ఎప్పుడు ఏ దర్శకుణ్ణి అడగనిది వెంకీ కుడుములని సినిమా చెయ్యాలని అడిగితే సరైన కథ తీసుకురా లేదని తన మార్క్ ఫన్ కామెంట్స్ చేశారు. అయితే, ఒక సాలిడ్ ఎంటర్టైనర్‌తో అతి త్వరలోనే కలుస్తానని చెప్పాడు వెంకీ కుడుముల. మరి ఈసారి అయినా మెగాస్టార్‌ని తన నరేషన్‌తో, కథతో మెప్పించి సాలిడ్ ఎంటర్టైనర్‌ని అందిస్తాడో లేదో చూడాలి.

అయితే, గతంలో చిరంజీవి కోసం వెంకీ కుడుముల ఆసక్తికరమైన కథను సిద్ధం చేశాడు. 20 ఏళ్లపాటు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన రాయలసీమ మాజీ ఫ్యాక్షనిస్ట్.. ప్రస్తుత అధునిక ప్రపంచంలో ఎలా ఇమడగలుగుతాడనే వినోదాత్మక పాయింట్‌తో కథను రూపొందించినట్టు గతంలో వెంకీ వెల్లడించారు. ఈ కథలోని ఫస్ట్ హాఫ్ చిరంజీవికి బాగా నచ్చినప్పటికీ, సెకండాఫ్ ఆశించిన స్థాయిలో కుదరలేదని భావించడంతో ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టారు. వెంకీ కూడా రెండోభాగంపై పూర్తి సంతృప్తితో లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, ఈ కాంబినేషన్‌పై తాజాగా చిరంజీవి వ్యాఖ్యలకు వెంకీ కుడుముల వెంటనే స్పందించారు. 'థాంక్యూ చిరంజీవి సర్! మీ మాటలు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చాయి. ఒక సాలిడ్ ఎంటర్‌టైనర్‌తో అతి త్వరలోనే మిమ్మల్ని కలుస్తాను. మీపై నా ప్రేమ, అభిమానం ఎప్పటికీ ఉంటాయి' అంటూ సోషల్ మీడియా వేదికగా మనసులోని మాట వెల్లడించారు.

దీంతో చిరంజీవి కోసం వెంకీ మరో కొత్త కథను సిద్ధం చేస్తున్నారా? గతంలో ఎదురైన సెకండాఫ్ సమస్యను అధిగమించి ఈసారి మెగాస్టార్‌ను మెప్పిస్తారా? అనే ఆసక్తి నెలకొంది. 'చలో', 'భీష్మ'వంటి వినోదాత్మక చిత్రాలతో తనదైన ముద్ర వేసుకున్న వెంకీ కుడుముల నుంచి చిరంజీవి స్థాయికి తగ్గ సాలిడ్ ఎంటర్‌టైనర్ వస్తే ఈ కాంబినేషన్‌పై అంచనాలు మరింత పెరగడం ఖాయం. మరి ఈసారైనా మెగాస్టార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తారా? ఈ క్రేజీ కాంబో కార్యరూపం దాలుస్తుందా? అన్నది చూడాలి.

కోలీవుడ్ విలన్‌గా మ్యాచో స్టార్?

గోపీచంద్ టీమ్ ఏమందంటే!

మ్యాచో స్టార్ గోపీచంద్‌కు సంబంధించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. త్వరలో తెరకెక్కనున్న తమిళ సినిమాలో ఆయన విలన్‌గా కనిపించబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. దీంతో గోపీచంద్ తొలిసారి కోలీవుడ్ సినిమాలో ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారా? అంటూ అభిమానుల్లో చర్చ మొదలైంది. అయితే ఈ ప్రచారంపై తాజాగా గోపీచంద్ టీమ్ స్పందించి అసలు విషయాన్ని వెల్లడించింది.



విలన్‌గా గోపీచంద్.. అదంతా పుకారే

తమిళ సినిమాలో గోపీచంద్ నెగెటివ్ రోల్ చేయబోతున్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన టీమ్ స్పష్టం చేసింది. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని అధికారికంగా క్లారిటీ ఇచ్చింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి తప్పుడు కథనాలను ప్రచారం చేయవద్దని మీడియా సంస్థలు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను కోరింది.

అధికారిక ప్రకటనలే నమ్మండి

గోపీచంద్ తదుపరి సినిమాలకు సంబంధించిన వివరాలు, ప్రాజెక్టుల అప్‌డేట్స్ ఏవైనా ఉంటే ఆయన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారానే వెల్లడిస్తామని టీమ్ తెలిపింది. కాబట్టి అభిమానులు సోషల్ మీడియాలో వచ్చే నిరాధారమైన ప్రచారాలను నమ్మవద్దని సూచించింది. మొత్తానికి తమిళ సినిమాలో విలన్‌గా గోపీచంద్ కనిపించబోతున్నారనే వార్తకు ఆయన టీమ్ తెరదించింది. ప్రస్తుతం ఈ ప్రచారానికి ఎలాంటి ఆధారమూ లేదని స్పష్టమైంది. ఇక మ్యాచో స్టార్ తదుపరి సినిమాల గురించి అధికారికంగా ఎలాంటి అప్‌డేట్స్ వస్తాయో చూడాలి.

బాలయ్యతో.. మరోసారి ఆ బాలీవుడ్ బ్యూటీ!


స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో బాలయ్య చేయబోయే 'NBK112'పై అంచనాలు మరో స్థాయిలో ఉన్నాయి. 'దేవర' తర్వాత కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడం, పైగా బాలయ్య - కొరటాల కాంబినేషన్‌లో వస్తున్న మొట్టమొదటి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇండస్ట్రీలో భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. 'దాదా' పనులు ముగియగానే, త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ పట్టాలెక్కనుంది.

అయితే, తాజాగా 'NBK112' క్యాస్టింగ్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన గాసిప్ ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. ఈ సినిమా కథ ప్రకారం ఇద్దరు హీరోయిన్లకు చాలా ప్రాధాన్యత ఉందట. ఇందులో మెయిన్ హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ విలక్షణ నటి విద్యాబాలన్ పేరును మేకర్స్ బలంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు కొరటాల శివ త్వరలోనే విద్యాబాలన్‌ను కలిసి, ఆమె పాత్రకు సంబంధించిన పూర్తి కథను వినిపించనున్నట్లు సమాచారం.

మరోవైపు, ఈ సినిమాలో రెండో హీరోయిన్ పాత్ర కోసం తెలుగు, తమిళ భాషల్లో తన సహజ నటనతో ఆకట్టుకుంటున్న యంగ్ బ్యూటీ ఐశ్వర్య రాజేశ్‌తోపాటు మరికొందరు హీరోయిన్ల పేర్లు రేసులో వినిపిస్తున్నాయి. కథకు ఎంతో కీలకమైన ఈ రెండు పాత్రల ఎంపికపై త్వరలోనే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

సాధారణంగా బాలకృష్ణ సినిమా అంటే అభిమానులు ఊహించే మాస్ ఎలిమెంట్స్, పవర్‌ఫుల్ డైలాగులు ఉండాల్సిందే. అయితే, కొరటాల శివ శైలి అందుకు భిన్నంగా ఉంటుంది. సామాజిక అంశాలకు కమర్షియల్ హంగులు జోడించడంలో కొరటాల దిట్ట. ఈ క్రమంలో 'NBK112'ను ఒక శక్తిమంతమైన పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాదు, ఈ సినిమాలో బాలయ్యను కేవలం రొటీన్ మాస్ యాంగిల్‌లోనే కాకుండా, ఆయన నటనలోని సరికొత్త షేడ్స్‌ను ఆవిష్కరించేలా కొరటాల ఒక అద్భుతమైన పాత్రను డిజైన్ చేశారట. సినిమా వార్తలు

ఇప్పటివరకు వెండితెరపై చూడని ఒక సరికొత్త మేకోవర్‌తో బాలకృష్ణ ఈ చిత్రంలో కనిపించనున్నారనే వార్త నందమూరి అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. చెరుకూరి సుధాకర్, మిక్కిలినేని సుధాకర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మొత్తానికి ఒకవైపు విద్యాబాలన్, మరోవైపు ఐశ్వర్య రాజేశ్ వంటి నటీమణుల పేర్లు వినిపిస్తుండటంతో 'NBK112'పై అంచనాలు రెట్టింపయ్యాయి. మరి ఈ వార్తల్లో నిజమెంత? అధికారికంగా ఎవరు ఫైనల్ అవుతారు? అలాగే ఫస్ట్ టైమ్ కలుస్తున్న బాలయ్య - కొరటాల కాంబో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.






మెన్స్ డేకి రామ్ పోతినేని మ్యాడ్ పోస్టర్!

టాలీవుడ్ యంగ్ అండ్ స్టార్ హీరోస్‌లో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కూడా ఒకరు. ఇప్పుడు రామ్ కోలీవుడ్ లో విలన్ గా అలాగే తెలుగులో తన దర్శకత్వంలోనే హీరోగా మొదటిసారి ఓ ఇంట్రెస్టింగ్ యాక్షన్ ప్రాజెక్ట్‌ని చేస్తున్నాడు. ఇక ఈ సినిమాలో రామ్ క్రేజీ లుక్‌ని కూడా సిద్ధం చేసుకోగా తనని ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే నేడు ఇంటర్నేషనల్ మెన్స్ డే కావడంతో ఓఇంటెన్స్ ప్రీ లుక్ పోస్టర్‌ని తాను విడుదల చేసాడు. ఒక గ్రాండ్ సెట్ బ్యాక్‌గ్రౌండ్ విజువల్ తో మెట్లపై ఎక్కుతూ ఓ చేతిలో టెడ్డీ బేర్‌ని మరో చేతిలో మెషిన్ గన్‌ని పట్టుకొని అందరికీ మెన్స్ డే విషెస్‌ని తెలిపాడు. అలాగే అతి త్వరలోనే సినిమా తాలూకా ఫస్ట్ లుక్ అండ్ టైటిల్ టీజర్‌ని విడుదల చేస్తున్నట్టు ఖరారు చేసాడు. దీనితో ఫ్యాన్స్ మరింత ఎగ్జైట్ అవుతున్నారు. ఇక ఈ చిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే ఈ రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.

హాట్ స్టార్!

సుస్మిత శెట్టి



టైసన్ నాయుడు టీజర్ టాక్:

పోలీస్ యూనిఫామ్‌లో బెల్లంకొండ బ్లాస్ట్

యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మరోసారి యాక్షన్ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. 'భీమ్లా నాయక్' ఫేమ్ సాగర్ కె చంద్ర దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'టైసన్ నాయుడు'. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొనగా.. తాజాగా విడుదలైన టీజర్ వాటిని మరింత పెంచుతోంది. హై వోల్టేజ్ యాక్షన్, పవర్‌ఫుల్ డైలాగులు, అదిరిపోయే విజువల్స్‌తో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

ఉగ్రవాదంపై ఉక్కుపాదం.. పోలీస్‌గా బెల్లంకొండ!

మత విద్వేషాలు, ఉగ్రవాదం వంటి సున్నితమైన అంశాల నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఇందులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తున్నారు. శత్రువులపై విరుచుకుపడే యాక్షన్ సన్నివేశాలు, మాస్ అప్పీల్ ఉన్న డైలాగులతో తనదైన మార్క్ చూపించారు. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లలో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునేలా ఉంది.

విజువల్స్.. బీజీఎంతో పెరిగిన వేడి

దర్శకుడు సాగర్ కె చంద్ర ఈ సినిమాను యాక్షన్ ప్రధానంగా తెరకెక్కించినట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. భారీ యాక్షన్ బ్లాక్స్‌కు తోడు సినిమాటోగ్రఫీ, విజువల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భీమ్స్ సిసిరోలియో అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలకు ఆయన అందించిన సంగీతం హై వోల్టేజ్ ఫీల్‌ను పెంచుతోంది.

భారీ తారాగణంతో తెరకెక్కుతున్న చిత్రం

14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీ అచంట ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. నేహా శెట్టి, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటిస్తుండగా.. నరేష్, రావు రమేష్, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి 'టైసన్ నాయుడు' టీజర్ చూస్తుంటే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తనకు బాగా కలిసొచ్చిన యాక్షన్ జానర్‌లో మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమైనట్లు కనిపిస్తోంది. పోలీస్ బ్యాక్‌డ్రాప్, ఉగ్రవాదం నేపథ్యంలో సాగే కథాంశం, సాగర్ కె చంద్ర టేకింగ్, భీమ్స్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్.. ఇలా అన్ని అంశాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. మరి వెండితెరపై టైసన్ నాయుడు ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో చూడాలి!



'రామాయణం' చూసి ఫిదా అయిన అమల!

నితీశ్ తివారీ తెరకెక్కించిన 'రామాయణం' చిత్రం విడుదలై దాదాపు రెండు వారాలు కావస్తున్నా, దీనిపై వాదోపవాదాలు, చర్చోపచర్చలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు ఈ సినిమాను ఆకాశానికి ఎత్తితే, మరికొందరు దీనిని తీవ్రంగా విమర్శించారు. తాజాగా నటి అమల రామాయణం సినిమా చూసి, తన అభిప్రాయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

కళాక్షేత్రలో చదువుకుంటున్న రోజుల్లో తాను రామాయణంను అనేక సార్లు రంగస్థలంపై ప్రదర్శించానని, ఈ సినిమా ట్రైలర్ ను చూసినప్పుడు అదే భావన తనకు మరోసారి కలిగిందని, అందుకే ఈ సినిమా ఎప్పుడెప్పుడు థియేటర్లలో విడుదల అవుతుందా అని ఎదురుచూశానని అమల తెలిపారు. ఈ ఇతిహాసాన్ని దర్శకుడు నితీశ్ తివారీ వెండితెరపై ఎలా చూపించి ఉంటారనే ఆసక్తి కూడా తనకు కలిగిందని, అందుకే ఓపెన్ మైండ్‌తో దానిని ఇటీవల చూశానని అమల చెప్పారు.

రామాయణం సినిమాను చూసిన తర్వాత తానెంతో సంతృప్తి చెందానని అమల అన్నారు. సినిమాలోని ప్రతి పాత్రకు, ప్రతి సన్నివేశానికి మేకర్స్ న్యాయం చేకూర్చారని కితాబిచ్చారు. దర్శక నిర్మాతలు భారతీయ సినిమా గర్వపడేలా దీనిని తీర్చిదిద్దారని ఆమె అన్నారు. రామాయణ గాథను అద్భుతంగా చూపడమే కాకుండా, ఈ తరం ప్రేక్షకులు మెచ్చేలా, వారు సినిమాతో కనెక్ట్ అయ్యేలా చేశారని తెలిపారు. ఊహించడానికి కూడా కష్టమైన భావోద్వేగాలను నటీనటులు ఎంతో చక్కగా పోషించారని, ఆ ఇతిహాసాన్ని, యుగాన్ని కళ్ళముందు సాక్షాత్కరింప చేశారని ఆమె పేర్కొన్నారు. ఇది అందరికీ సుపరిచితమైన కథే అయినా... ఆసక్తికరంగా దానిని తెర మీద చూపించారని, కొన్ని సన్నివేశాలు తనను ఆశ్చర్యానికి లోను చేయగా, మరికొన్ని సన్నివేశాలు అద్భుత అనుభూతికి గురిచేశాయని, పార్ట్ 2 కోసం ఆత్రుతతో ఎదురుచూస్తున్నానని అమల అన్నారు.